## జాతర ప్రతిష్టను దెబ్బతీయాలనే కుట్రలు సహించం



వివరాలు మెయిన్‌లో...

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 03 | ఫిబ్రవరి, 2026 | పేజీలు :08

## పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్

**ప్రజాపక్షం/జనగామ:** పదవ తరగతి పరీక్షలకు సిద్దంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ విద్యార్థులకు సూచించారు. సోమవారం స్టేషన్‌ఘనపూర్ లోని బాలుర సాంఘీక సంక్షేమ పాఠశాలను అకస్మికంగా తనిఖీ చేశారు. పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పరీక్షలకు వారి ప్రిపరేషన్ ఎలా ఉందన్నది అడిగి తెలుసుకురను. ఇప్పటి వరకు జరిగిన పరీక్షల్లో ఎలా మార్కులు వచ్చాయి. ఏఏ సబ్జెక్ట్‌లను ఎంత వరకు చదవడం పూర్తి చేశారు అనే విషయాలను విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి నుండ ఇక సమయం వృదా కాకుండా చదువుకోవాలని, ప్రతి సబ్జెక్ట్‌పైన పట్టు సాధించి మంచి మార్చులు తెచ్చుకొని జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. అనంతరం కిచెన్ గదిని పరిశీలించి సరుకులను, కూరగాయాలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం తయారీ ఉండాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. మద్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థుల దగ్గరి వెళ్లి ఎలా ఉంది భోజనం మెనూ ప్రకారం పెడుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఆర్‌డిఓ వెంకన్నతో పాటు తహాశీల్దార్, కమీషనర్ పాల్గొన్నారు.

**మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించిన కలెక్టర్**

స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ సోమవారం సందర్శించి పరిశీలించారు. రెండవ సాదారణ ఎన్నికలకు సంబందించిన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్‌డిఓ, తహాశీల్దార్, మున్సిపల్ కమీషనర్ మున్సిపాలిటి సిబ్బందితో ఎన్నికలకు సంబందించి వివిధ విభాగాల నోడల్ ఆఫీసర్లను నియమించాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ పాఠశాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్‌ను సందర్శించి అదికారులకు పలు సూచనలు చేవారు. సోషల్ వెల్ఫేర్ హాస్టర్ సందరించి అక్కడి నిర్వయించే డిస్ట్రిబూషన్, రిసెప్షన్, కౌంటింగ్ సెంటరల ఏర్పాట్లను పర్యవేక్షించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## వర్ధన్నపేటలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే నాగరాజు



**ప్రజాపక్షం/వర్ధన్నపేట :** వర్ధన్నపేట మున్సిపాలిటీ 8వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాలకుర్తి సారంగపాణి తరపున, స్థానిక వార్డు సభ్యులతో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలు విశ్వాసం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. వార్డు పరిధిలోని ప్రజలు ఎదుర్కొంటున్న చిన్న చిన్న సమస్యలను గుర్తించి, వాటన్నింటినీ పరిష్కరిస్తానని ఎమ్మెల్యే నాగరాజు భరోసా ఇచ్చారు.వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే రూ.20 కోట్ల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయని తెలిపారు. అలాగే అమృత్ స్కీమ్ కింద రూ.34 కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధి పనులు, 100 పడకల ఆస్పత్రికి రూ.34 కోట్లు, రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, ఆకేరు వాగు మరమ్మత్తులకు రూ.65 లక్షలు, బంజారా భవన్‌కు రూ.2 కోట్లు, సబ్ జైలుకు 10 ఎకరాల స్థలం, మినీ స్టేడియం, మున్సిఫ్ కోర్టు మంజూరు చేయించడం ద్వారా వర్ధన్నపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తున్నామని తెలిపారు.ప్రచార కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు పూజారి సురేష్ స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఎమ్మెల్యే నాగరాజు గారు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మాజీ టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు, వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, పర్వతగిరి మాజీ జడ్పీటీసీ బానోతు సింగిలాల్తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పిఓలు, ఓపిఓల బాధ్యతలు కీలకం



### కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** మున్సిపల్ ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పిఓలు ఓపిఓల బాధ్యతలు అత్యంత కీలకమని జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి పిఓ, ఓపిఓ విధులు నిర్వహించే సిబ్బందికి ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని విధులు నిర్వహించాలని సూచించారు. పోలింగ్ ప్రారంభం నుంచి ముగింపు వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మాక్ పోలింగ్, ఓటర్ల గుర్తింపు, బ్యాలెట్ బాక్సులు భద్రత, ఓటింగ్ ముగిసిన తర్వాత చేపట్టాల్సిన ప్రక్రియలపై సిబ్బందికి వివరించారు. ఎలాంటి చిన్న తప్పిదాలు చోటుచేసుకోకుండా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, ఎన్నికల సమయంలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని సూచించారు. సమస్యాత్మక పరిస్థితుల్లో వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఎన్నికల విభాగ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, పిఓలు, ఓపిఓలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్‌ను కలిసిన నాయకుడు బీరెల్లి

**ప్రజాపక్షం/కాటారం;**తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమీషన్ చైర్మెన్ సిరిసిల్ల రాజయ్యను హైదరాబాద్‌లోని ఎర్రమంజిల్ ఫైనాన్స్ కమీషనర్ కార్యాలయంలో సోమవారం కాటారం మండల కాంగ్రేస్ నాయకుడు బీరెల్లి రజినీ కుమార్‌మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా మండలానికి సంబంధించిన అభివృద్ధిపై పలు విషయాలను చర్చించారు.

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టుకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్టుకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎండి రింషా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.జిల్లా స్థాయిలో నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్టులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రింషా రెండవ స్థానంలో నిలిచి 1500 రూపాయల నగదు భహుమతి పొందిందని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న రింషా రాష్ట్రస్థాయికి ఎంపికవడం పట్ల  హర్షం వ్యక్తం చేస్తూ మరెన్నో విజయాలను అందుకోవాలని ఆకాంక్షి ంచారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు సరిత,మడ్క మధు,సుధారాణి,సరితాదేవి,ఒలిపాష,శ్రీనివాస్,వసుధప్రియ,వీరేశం,సమ్మయ్య,షహీదా బేగం ,ప్రసూనరాణి,పూర్ణిమ,అంజనేయులు,ఎండి అజ్మత్ పాష,అనూష అభినందించారు.

## మృతుడి కుంటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

**ప్రజాపక్షం/ధర్మ సాగర్ :** ధర్మసాగర్ మండలం మల్లక్ పల్లి గ్రామానికి చెందిన తాటికాయల ఇస్తారి(90) మరణించగా వారి పార్థివా దేహానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి నివాళులు అర్పించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట స్థానిక సర్పంచ్ గిన్నారపు లత, నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పరిశీలన

**ప్రజాపక్షం/ధర్మసాగర్:** కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని సర్పంచ్ పుట్ట రేణుక సూచించారు. సోమవారం స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. ఉపసర్పంచ్ వల్లపురెడ్డి సంధ్య, పంచాయతీ కార్యదర్శి రఘు, వార్డు సభ్యులు రాజు, నాయకులు పుట్ట కుమార్,కారొబార్ రమేష్ పాల్గొన్నారు

# విద్యారంగంపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న కేంద్రం

**ఎఐఎఫ్ డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి**

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026–27 కేంద్ర బడ్జెట్ లో విద్యారంగానికి కేటాయించిన నిధులు తీవ్ర నిరాశకు గురిచేశాయని,దేశ భవిష్యత్తును నిర్ణయించే విద్యను నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మరోసారి నిర్లక్ష్యం చేసిందని ఏఐఎఫ్ డిఎస్ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మాస్ సావిత్రి తెలిపారు.కేంద్ర బడ్జెట్ మొత్తం సుమారు రూ. 53.5 లక్షల కోట్లు కాగా, విద్యారంగానికి కేటాయించిన మొత్తం కేవలం రూ.1.39 లక్షల కోట్లు మాత్రమే, అంటే మొత్తం బడ్జెట్‌లో సుమారు 2.6 శాతం మాత్రమేనని, ఇది ప్రపంచంలో అత్యధికంగా ఉన్న యువత, విద్యార్థులు గల దేశానికి పూర్తిగా సరిపోని, బాధ్యతారాహిత్యపు కేటాయింపులని,కేంద్ర బడ్జెట్ లో కనీసం 10 శాతం జిడిపిలో 6శాతం నిధులు కేటాయించాలని  అనేక సంవత్సరాలుగా  విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నా కూడా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం సిగ్గు చేటన్నారు. స్వయంగా కేంద్ర ప్రభుత్వమే తీసుకొచ్చిన విద్యార్థి వ్యతిరేక జాతీయ విద్యా విధానం (ఎన్ ఈ పి 2020) ప్రకారం విద్యపై  జిడిపి లో కనీసం 6 శాతం ఖర్చు చేస్తామని చెప్పారు.వారు చెప్పిన దాని ప్రకారం అయినా



నిధుల కేటాయింపు లేదు. అంటే విధాన ప్రకటనలు ఒకవైపు, నిధుల కేటాయింపులు మరోలా ఉండడం ప్రభుత్వ ద్వంద్వ వైఖరిని స్పష్టంగా చూపిస్తోందని,ప్రభుత్వ పాఠశాలలు, గ్రామీణ విద్య, లక్షల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల నియామకాలు, స్కాలర్‌షిప్‌లు వంటి మౌలిక అవసరాలపై తగిన నిధులు కేటాయించలేదన్నారు. ఐఐటి, కేంద్ర విశ్వవిద్యాలయాల్లో చదువుకునే విద్యార్థులకు ఫీజులను నియంత్రించలేదని, స్కాలర్ షిప్స్ పెంచలేదన్, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్, సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు తీసుకొచ్చి విద్యార్థులపై ఆర్థిక భారాన్ని పెంచుతున్నారవి,దీనివల్ల పేద, దళిత, ఆదివాసి, వెనుకబడిన విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతారన్నారు.  ఏఐ, స్కిల్ డెవలప్‌మెంట్, కంటెంట్ క్రియేషన్ వంటి మార్కెట్ ఆధారిత రంగాలపై మాత్రమే దృష్టి పెట్టడం వల్ల విద్యలో అసమానతలు మరింత పెరిగే ప్రమాదం ఉందని,ఎస్సీ ఎస్టీ ఓబీసీ, మైనారిటీ మరియు పేద విద్యార్థుల కోసం ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫెలోషిప్‌లను పెంచకపోగా కోతలు విధిస్తున్నారని,ఇది  సామాజిక న్యాయంపై నేరుగా దాడి చేయడమేనని, ఉన్నత విద్యలో ఫీజుల నియంత్రణపై ఎలాంటి హామీ లేకపోవడం విద్యను హక్కుగా కాకుండా సరుకుగా మార్చే ప్రయత్నాన్ని దూకుడుగా ముందుకు తీసుకొస్తుందన్నారు.విద్య అనేది కార్పొరేట్ అవసరాలకు మాత్రమే సేవ చేసే సాధనం కాదని, అది సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యాన్ని బలపరిచే మూలాధారం కానీ ఈ బడ్జెట్ ఆ దిశగా కాకుండా విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ, కాషాయీకరణకు దారితీసే విధంగా ఉందని చెప్పారు. అదేవిధంగా  తెలంగాణ రాష్ట్రానికి రావలసిన సైనిక్, నవోదయ స్కూల్స్, ఐఐఎం, ఐఐటి, సెంట్రల్ యూనివర్సిటీల ఏర్పాటుపై కనీస ప్రకటన లేకపోవడం తెలంగాణ విద్యార్థి లోకాన్ని మోసం చేయడమేనని, ఈ కింది ప్రతిపాదనలకు ఆధారంగా బడ్జెట్ ను సవరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు

# ఈతరం శ్రీమంతుడు నల్లెల్ల కుమార్

**ప్రజాపక్షం/పరకాల :** జనం శ్రీమంతుడిని రీల్స్ లో చూసి ఉండవచ్చు... కానీ పరకాల మున్సిపాలిటీ పరిధిలోని విలీన గ్రామమైన సీతారాంపురం గ్రామంలో నిజమైన శ్రీమంతుడిని చూసినట్టుగా జనం భావిస్తారు. ఆ గ్రామంలోని నల్లెల్ల కుమార్  నిజ జీవితంలో శ్రీమంతుడి వలె మారి ప్రజలకు అవసరమైన పనులను చేస్తూ ప్రజల మెప్పును పొందుతున్నారు. ఎలాంటి పదవి ఆశించకుండానే గ్రామంలో పోచమ్మ మైసమ్మ ఆంజనేయస్వామి లాంటి దేవాలయాల నిర్మాణం తో పాటు ప్రజలకు అవసరమైన రోడ్లు కమ్యూనిటీ భవనాల నిర్మాణాలు చేసి ప్రజల మనసుల్లో చోటు సంపాదించుకున్నారు. గీతా కార్మికులకు వ్యవసాయదారులకు కూలీలకు అవసరమైన విధంగా రహదారుల నిర్మాణం చేపట్టి గ్రామంలో నీ ప్రజల మన్ననలను పొందారు.ఈయన ప్రస్తుతం విలీన గ్రామమైన సీతారాంపురం పరిధిలోని ఎనిమిదో వార్డు కౌన్సిలర్గా పోటీ చేస్తుండడం పట్ల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎలాంటి పదవిని లేకున్నప్పటికీ ప్రజల సేవలను అవసరాలను గుర్తించిన ఆయన ప్రజాప్రతినిధిగా అవతారం ఎత్తితే ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందడంతో పాటుగా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటాడని ప్రజలు భావిస్తున్నట్లు తెలిసింది. ఆయన ను ప్రజాపక్షం పలకరించగా తనను ఎనిమిదో వార్డ్ కౌన్సిలర్ గా సీతారాంపురం గ్రామ ప్రజలు గెలిపించినట్లయితే ఈ వార్డును స్థానిక శాసనసభ్యుడు నిద్రతోపాటు తన సొంత నిధులను తో వార్డును మరింత అభివృద్ధి చేసి ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకుంటానని నల్లెల్ల కుమార్ తెలిపారు. తనపై నమ్మకంతో ప్రజలు అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని ఆయన సంపూర్ణ విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రజల అవసరాలను గుర్తించి పనిచేస్తున్న సమయంలో కొన్ని పార్టీలు తనపై అనేక రకాలైన వేధింపులకు పాల్పడ్డాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పరకాల శాసనసభ్యుడు ప్రకాష్ రెడ్డి గ్రామంలో తన చేస్తున్న సేవలను గుర్తించి పిలిచి తనకు టికెట్ కేటాయించారని నల్లెల్ల కుమార్ తెలిపారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారానికి తక్షణ చర్యలు



హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

**ప్రజాపక్షం/హనుమకొండ :** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వినతులను నిర్ణీత గడువులో పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరీష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. వివిధ సమస్యల పరిష్కారాన్ని కోరుతూ ప్రజలు వినతి పత్రాలు సమర్పించి తమ సమస్యలను వివరించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, హౌజింగ్, విద్యుత్, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 91 వినతులు అందినట్లు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణిలో వచ్చిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలు సీరియస్‌గా పరిగణించి పక్షం రోజుల్లోగా తీసుకున్న చర్యలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్‌ను ఆదేశించారు. పరిష్కరించిన ప్రతి దరఖాస్తుకు సంబంధించిన పూర్తి వివరాలను డీఆర్‌ఓకు అందజేయాలని అధికారులను సూచించారు.పదో తరగతి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో మండల ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించాలని ఆదేశించారు. ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ, విద్యార్థుల హాజరు, ఉపాధ్యాయులు – అధ్యాపకుల పనితీరు తదితర అంశాలపై నివేదిక సమర్పించాలని తెలిపారు.

అలాగే హాస్టల్స్‌లో ఏర్పాటు చేసిన ఫిర్యాదు పెట్టెలను పరిశీలించి, అందులో వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. హాస్టల్స్‌లో శుద్ధమైన తాగునీరు, నాణ్యమైన ఆహారం, తాజా కూరగాయలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.అలాగే పెండింగ్‌లో ఉన్న ఆర్టీఐ ఫిర్యాదుల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ, సంబంధిత శాఖల పీఐఓలతో డీఆర్‌ఓ ప్రత్యేక సమీక్ష నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, డీఆర్డీవో మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం-అన్నారం మీదుగా చెన్నూరుకు ఆర్‌టిసి బస్సు సర్వీసులు



**ప్రజాపక్షం/కాళేశ్వరం:**జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం నుండి పలుగుల, మద్దులపల్లి, చంద్రుపల్లి, అన్నారం గ్రామాల మీదుగా మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణానికి ప్రతిరోజు మూడు ట్రిప్పులు ఆర్‌టిసిబస్సు సర్వీసులు నడపాలని ఆయా గ్రామాల సర్పంచులు కోరారు. ఈ మేరకు వారు మంచిర్యాల జిల్లా  ఆర్‌టిసిడిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీలతను కలిసి వినతిపత్రం అందించారు.  చెన్నూర్ ప్రాంతం చేరువలో ఉండటంతో ఇరు ప్రాంతాలకు పలు రకాల బంధుత్వ,వివాహ బాంధవ్యాలు ముడిపడి ఉన్నాయని, ఈ ప్రాంత ప్రజానీకం వ్యాపార,వైద్య అవసరాల గురించి నిత్యం చెన్నూరుకు రాకపోకలు కొనసాగిస్తున్నట్లు వివరించారు.ఈ ప్రాంతాల నుండి ఆర్‌టిసి సౌకర్యం అందుబాటులో లేక ఆయా గ్రామాల ప్రజలు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించి వ్యయప్రయాసాలతో ఇబ్బందులకు గురిచెంది నిత్యం రాకపోకలు కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంత ప్రజలకు చెన్నూర్ ప్రాంతానికి రవాణా సౌకర్యం అత్యంత అవసరంగా మారిందని ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని చెన్నూర్ నుండి  ఆర్‌టిసి బస్ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల సర్పంచులు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై అసిస్టెంట్ మేనేజర్ శ్రీలత సానుకూలంగా స్పందిస్తూ, ఈ విషయాన్ని డిపో మేనేజర్ దృష్టికి తీసుకెళ్ళి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచులు తెలిపారు.  ఈ కార్యక్రమంలో అన్నారం, పలుగుల, మద్దులపల్లి, చంద్రుపల్లి సర్పంచ్‌లు ప్రభాకర్, విజయలక్ష్మి, సరిత, గురుసింగ బాపు పాల్గొన్నారు.

## బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి: పోలీస్ కమిషనర్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని పోలీస్ అధికారులకు వరంగల్ సిపిసన్ ప్రీత్ సింగ్ సూచించారు. పోలీస్ కమిషనరేట్‌లో వివిధ విభాగాల్లో అసిస్టెంట్ సబ్ ఇన్స్‌పెక్టర్లుగా విధులు నిర్వహిస్తూ సివిల్ ఎస్సైలుగా పదోన్నతి పొందిన వేణుగోపాల్ రెడ్డి, రాజేందర్, పర్వీన్ లు సోమవారం సిపిని మర్యాదపూర్వకంగా కలిసి  మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.. అప్పగించిన పనులను సమర్ధవంతంగా పనిచేస్తూ బాధితులకు న్యాయం చేయాలనిసిపిపేర్కొన్నారు

# భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా*

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**భూపాలపల్లి మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల్లో సీపీఐ, సీపీఐ (యం) పార్టీలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించుకొని భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కాసింపల్లి, గడ్డిగానిపల్లి, సెగ్గం పల్లి, ఆకు దారి వాడ, 1, 2, 12, 13, 18, 19, 30వ వార్డులు ఎల్బీ నగర్, రెడ్డి కాలనీ, బానోత్ వీధి, సత్తార్ నగర్ కాలనీలల్లో సీపీఐ, సీపీఐ (యం) పార్టీలు బల పరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కొరకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్, రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మోట పలుకుల రమేష్, సీపీఐ(యం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు, పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, ముఖ్య నాయకులు, ఆయా వార్డుల ఎన్నికల ఇంచార్జీ లతో కలిసి ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ సందర్భంగా 1, 2, 12, 13 ఆయా వార్డులల్లో నిర్వహించిన పబ్లిక్ కార్నర్ మీటింగ్ లలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూపాలపల్లి మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, అందుకు కాంగ్రెస్ శ్రేణులంతా సైనికుల్లా పనిచేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఆయుధాలుగా చేసుకుని ప్రతి ఇంటి గడపను తట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా సంక్షేమం, అభివృద్ధి ప్రధాన లక్ష్యాలుగా పనిచేస్తోందని తెలిపారు. భూపాలపల్లి పట్టణ అభివృద్ధికి ఇప్పటికే చేపట్టిన పలు కార్యక్రమాలను కొనసాగిస్తూ, మున్సిపాలిటీని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు అత్యంత అవసరమని అన్నారు. ప్రజలకు మెరుగైన తాగునీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి అంశాలపై కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక దృష్టి సారిస్తుందని చెప్పారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసినట్లయితే భూపాలపల్లి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే అన్నారు. 11న జరిగే మున్సిపల్ ఎన్నికల్లో 30 వార్డులలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ ఉమ్మడి కమ్యూనిస్టు లు బలపరిచిన అభ్యర్థులకు మీ ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ముత్యాల శ్యామ్, ఇంచార్జి దొంతల శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/తొర్రూరు:** మండలంలోని గుర్తూరు గ్రామంలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ విసంపల్లి కవిత బాలకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతీ ఒక్కరూ ఉపాధి హామీ పనిలో పాల్గొనాలని అన్నారు. గతంలో ఉపాధి హామీ పనులు చేసిన వారికి కూలి డబ్బులు ఖాతాలో జమ కావడం ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ పనుల్లో జాబ్ కార్డు కలిగిన ప్రతీ ఒక్కరూ పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఈశ్వర్, మురళి, గ్రామ కార్యదర్శి, కారోబార్, ఫీల్డ్ అసిస్టెంట్ రాంనర్సయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అశోక్, గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

**ప్రజాపక్షం/తొర్రూరు:** మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు అధ్యక్షుడు జాటోతు రమేశ్ నాయక్ ఆధ్వర్యంలో దస్రు తండాకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బసనబోయిన ఐలమ్మ గెలుపు కోసం దస్రు, ఎర్ర సోమ్లాతండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో పాటు వడ్డీలేని రుణాలు అందించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డిదేనని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, నాయకులు దొంగరి శంకర్, బసనబోయిన రాజేశ్‌యాదవ్, వినోద్ యాదవ్, మహేశ్ యాదవ్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన మాదగాని లచ్చుమ్మ, కూరపాటి అంశమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించి కుటుంబానికి 50 కెజిల బియ్యం, ఆయిల్ క్యాన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగారెడ్డి, గజవెల్లి ప్రసాద్, ఐత రాంచందర్, పిరని వెంకన్న, ఐత రవి, సంకినేని ఎల్లస్వామి, చందు రాము, కొండ లక్ష్మయ్య,పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**ప్రజాపక్షం/గూడూరు;**అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స చేయించుకోలేనటువంటి స్థితిలో ఉన్న వారికి తెలంగాణ గవర్నమెంట్ అందించి సీఎం సహాయ నిధి శక్తులను అప్పరాజుపల్లి గ్రామంలో సోమవారం పంపిని కార్యక్రమం జరిగింది.అందులో భాగంగా మహబూబాబద్ జిల్లా గూడూరు మండలం అప్పరాజుపల్లి గ్రామానికి చెందిన మాలోత్ జ్యోతి పైయిండ్ల రామక్క కు సర్పంచ్ అజ్మీర భరత్ నాయక్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేద ప్రజలకు వారి ఆరోగ్యం కొరకు ఎంతగానో ఖర్చు పెడుతుందని సీఎం సహాయనిది డబ్బులు ద్వారా ఎంత మంది పేద ప్రజలు కొర్పోరేట్ వైద్యాన్ని పోందుకుంటున్నారని వారు అన్నారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ నరకుమార్ వార్డు సభ్యులు గంగ ఆంజనేయులు మహేందర్ చిలుక నూరి వెంకన్న గాంధీ వెంకన్న పాల్గొన్నారు.

## చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్‌అఫిషియోల నుండి ఆప్షన్ తీసుకోవాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని




**ప్రజాపక్షం/భూపాలపల్లి** :మున్సిపల్ ఎన్నికల ఫలితాల అనంతరం పరోక్ష విధానంలో నిర్వహించే మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక విషయంలో ఎక్స్ అఫిషియోల నుండి ఆప్షన్ తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పరోక్ష విధానం ద్వారా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక సమయంలో పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, ఎమ్మెల్సీలు, రాజ్య సభ సభ్యులు ఎక్స్ అఫిషియో హోదాలో ఏదో ఒక మున్సిపాలిటీని ఎంచుకొని ఆప్షన్ ఇచ్చుకోవాల్సి ఉంటుందని తెలిపారు. సెక్షన్ 5, 20 ప్రకారం ఎవరైనా ప్రజా ప్రతినిధులు, ఎమ్మెల్సీలు తాము ఎన్నికైన 30 రోజుల్లోపు ఏదో ఒక మున్సిపాలిటీకి ప్రాతినిధ్యం వహించేందుకు ఆప్షన్ ఇచ్చి ఉండాలని, అలా కాకుండా ఇంతవరకు ఆప్షన్ ఇవ్వని పక్షంలో నిబంధన ప్రకారం మున్సిపల్ ఎన్నికలు అయిన 30 రోజుల్లో ఆప్షన్ ను సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దీనికొరకు ఫిబ్రవరి, 11 నుండి 14వ తేదీ లోపు నోటీస్ జారి చేసి ప్రజాప్రతినిధుల నుండి ఆప్షన్ తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ శర్మ మాట్లాడుతూ, జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులకు నిబంధనల ప్రకారం ఫిబ్రవరి, 11 నుండి 14 లోపు నోటీసులు జారీ చేసి ఆప్షన్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మున్సిపల్ కమిషనర్ జోనా తదితరులు పాల్గొన్నారు.

## క్యాట్ ఒలంపియాడ్‌లో నలంద విద్యార్థుల జయకేతనం

**ప్రజాపక్షం/తొర్రూరు :** ఇటీవల దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయస్థాయి క్యాట్ ఒలంపియాడ్ ఫలితాల్లో నలంద విద్యార్థులు నగదు బహుమతి, గోల్డ్‌మెడల్‌లతో జయకేతనం ఎగరవేశారు. డివిజన్ కేంద్రంలోని శ్రీ నలంద పాఠశాలలో సోమవారం అభినందన కార్యక్రమాన్ని నిర్వహించగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ విజేతలైన నగదు బహుమతులు, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ డిసెంబర్ నెలలో జాతీయ స్థాయిలో నిర్వహించిన క్యాట్(నాలెడ్జ్ అసెస్‌మెంట్ టెస్ట్ లెవల్ 2) ఫలితాల్లో తమ పాఠశాల నుండి ఐదుగురు విద్యార్థులు వెయ్యి రూపాయల నగదు బహుమతి, గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లు, పది మంది గోల్డ్ మెడల్, సర్టిఫికెట్లు, మరొకరు క్వాలిఫైడ్ సర్టిఫికెట్‌ను పొందినట్లు తెలిపారు. ఈ పరీక్షలో పదహారు మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చూపారని అన్నారు. తమ పాఠశాలలో కేవలం విద్యాభ్యాసం మాత్రమే కాకుండా జాతీయ స్థాయి ఒలంపియాడ్‌లో శిక్షణ, పోటీ పరీక్షలకు సన్నద్ధతతో పాటు విద్యార్థుల మేథోశక్తిని పెంచేందుకు పలు రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ యాకన్న, సీఇన్‌చార్జ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 11వ వార్డులో సిపిఐ ప్రచార జోరు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ మున్సిపాలిటీలోని 11వ వార్డులో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ప్రచార జోరు ఉత్సాహంగా సాగింది. కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ జెండాలు రెపరెపలాడుతూ, నినాదాలతో ప్రచారం జోరుగా జరిగింది. సిపిఐ అభ్యర్థి ఆకుల సరస్వతి శ్రీనివాస్ గడపగడపకు వెళ్లి కొడవలి గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ప్రజలకు నిరంతర సేవలు అందిస్తూ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు. ఈ ప్రచారానికి మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, ఆది సాయన్న, పాతూరి సుగుణమ్మ, చొప్పరి సోమయ్య, మోటె శ్రీశైలం, చామకూర యాకూబ్, నోముల రాము, తెజావత్ మల్లేష్, గంగం భాస్కర్‌రెడ్డి, ఓంకార్, ప్రవీణ్, భరత్, గణేష్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి సర్పంచ్ సునీత పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు;**మహబూబాబాద్ జిల్లా గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని శివాలయం వీధికి చెందిన కత్తుల బిక్షపతి సోమవారం అనార్యోంతో మృతి చెందిగా విషయం తెలుసుకున్న గూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కోమ్మాలునాయక్ బిక్షపతి పార్థివ దేహానికి నివాళులర్పించారు. ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ చంటి స్వామి మండల నాయకలు బీరం శ్రీపాల్‌రెడ్డి రసమల్ల యాకయ్య ఇనుముల యాకంబ్రం చీరబోయిన కుమార్ పతేం వెంకన్న రాసామాల రాములు పానుగంటి వీరస్వా బుర్ర జోగులు తంగేళ్లపల్లి సునిల్ రూపురెడ్డి వెంకటరెడ్డి గోనే శోభన్ పాల్గొన్నారు.

## తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/గూడూరు;**తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ములుగు జిల్లాలో మేడారం జాతర సందర్భంగా జరిగింది.ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గెజిటెడ్ అధికారుల సేవలను ప్రతిబింబించేలా రూపోందించిన డైరీని ఆవిష్కరించడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాస్‌రావు ప్రధాన కార్యదర్శి శ్యామ్ అసోసియేట్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి కోశాధికారి సహదేవ్ ఉపాధ్యక్షుడు జగన్‌మోహన్‌రావు హాజరై మాట్లాడుతూ మేడారం వంటి జాతర విశిష్ట వేడుకల సమయంలో ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో గెజిటెడ్ అధికారుల పాత్ర కీలకమని అన్నారు. డైరీ ప్రచురణ ఈ దిశగా సమాచార మార్పిడికి దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు రఫీ కార్యదర్శి ప్రసాద్ అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్ సంముక్త కార్యదర్శి నరేష్ సహరాష్ట్ర జిల్లా స్థాయి ఇతర కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకప్ మండలస్థాయి క్రీడాపోటీలు

**ప్రజాపక్షం/కన్నాయిగూడెం:**మండలంలో ఆయా గ్రామ పంచాయతీలలో క్రీడాకారులు సీఎం కప్ క్రీడలకు రిజిస్ట్రేషన్ చేసుకున్నటువంటి క్రీడాకారులకు ముప్పనపల్లి జడ్పీఎస్ఎస్ పాఠశాలలో బుధవారం వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ యోగ, తదితర క్రీడలు నిర్వహించబడును మండలంలో క్రీడాకారులు క్రీడాల్లో పాల్గొని విజయవంతంచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ (సర్పంచ్) జాడి రాంబాబు తెలిపారు. పూర్తి వివరాలకోసం ముప్పనపల్లి జడ్పీఎస్ఎస్ పాఠశాల, సెల్ ఫోన్ నంబర్ 94409 47816, పిటి, కొట్టేం బాలరాజును సంప్రదించాలని కోరారు.

## యువకుని ప్రాణాలు కాపాడిన పోలీసులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** డయల్ 100కు కాల్ చేసి తన కుమారుడు ఆత్మహత్యా ప్రయత్నంగా మందు తాగాడని అతను ఫోన్‌కు స్పందించడం లేదని సమాచారం అందించగా పోలీసులకు సమాచారం అందించారు. పాలకుర్తి మండలంలోని విస్నూర్‌కు చెందిన మరుపల్లి రాజు ఆత్మహత్యా యత్నం చేయగా అతని తండ్రి సుధాకర్ ఇచ్చిన సమాచారం మేరకు అప్రమత్తమైన పోలీసులు వెంటనే స్పందించి ఇచ్చిన మొబైల్ నంబర్‌ను లొకేషన్‌ను ట్రేస్ చేసి అతడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. తక్షణమే సమీపంలోని ఆసుపత్రికి తరలించి అత్యవసర వైద్యం అందించారు. పోలీసుల సకాలిక చర్యలతో యువకుని ప్రాణాలు దక్కాయి. ఈ ఘటనలో పోలీసుల వేగవంతమైన స్పందన ప్రశంసనీయమని స్థానికులు పేర్కొన్నారు.

## రూ.1.90 లక్షల ఎల్‌వోసి అందజేత

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** మడలంలోని శామీర్‌పేట గ్రామ నిరుపేద గుజ్జుల వెంకటేశ్వర్లు తీవ్ర కడుపునొప్పికి సంబంధించిన వైద్యానికి రూ.1.90లక్షల ఎల్‌వోసీని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనిత మహేందర్, మాజీ పీఏసీఎస్ డైరక్టర్ రాజు యాదవ్, రాజు, కమలాకర్, రాజేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్యల పరిష్కారానికి ప్రాధాన్యత: సర్పంచ్

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** గ్రామంలో నెల కొన్న సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తామని ఆలీంపూర్ గ్రామ సర్పంచ్ పాకాల నాగలక్ష్మి అన్నారు. సోమవారం పంచాయితి కార్యాలయంలో వార్డు సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మామిడాల ప్రభాకర్‌తో కలిసి ఆమె మాట్లాడుతూ గ్రామంలోని అన్ని వార్డులకు ప్రతి రోజు తాగునీరు సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామంలోని సమస్యల పరిష్కారానికి త్వరలో గ్రామ సభ ఏర్పాటుచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి కార్యదర్శి రేవతిగౌడ్, కారోబార్ తేలుకంటి మురళి, పంచాయితి వార్డు సభ్యులు స్రవంతి, ఉప్పలయ్య, నవనీత, మదు, బాలకృష్ణ, గణేష్, కుమారస్వామి, పంచాయితి సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం కప్ క్రీడలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** క్రీడలు మానసిక ఉత్సాహాన్ని ఇస్తాయని విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి మమతా బాయి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించిన సీఎం కప్ సెకండ్ ఎడిషన్ మండల స్థాయి క్రీడా పోటీలను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అల్వాల నర్సింగరావు, విద్యాశాఖ అధికారి వెంకట్‌రెడ్డిలతో కలిసి ఆమె క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. విజేతలుగా నిలిచిన క్రీడాకారులను ప్రజా ప్రతినిధులు, అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ మృతికి కారకులను శిక్షించాలి

### పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ, నివాళులు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నిజామాబాద్ మేత్రా గ్రామానికి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య మృతికి కారకులైన గంజాయి ముఠాను ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం హనుమకొండ జిల్లా ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. హనుమకొండ హంటర్ రోడ్డులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన పద్మశాలి సంఘం నేతలు సౌమ్య మృతికి సంతాపకంగా నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ వడ్నాల నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వం దోషులను గుర్తించి వెంటనే శిక్షించాలని, కుటుంబానికి అండగా నిలవాలని, గంజాయి ముఠా ఆగడాలను అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సౌమ్య కుటుంబానికి పద్మశాలి కులం అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఈగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి రాజగోపాల్, జిల్లా మీడియా కోఆర్డినేటర్ రాజేందర్, లింగమూర్తి, టిఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు చందా మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కేదాశి వెంకటేశ్వర్లు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి కందికట్ల ప్రశాంత్, పద్మశాలి సంఘం కమలాపూర్ మండల అధ్యక్షులు బొప్ప శివశంకర్, భద్రకాళి దేవాలయ ధర్మకర్త బింగి సతీష్, సత్కారి సంతోష్, కొంగ వీరస్వామి, గుర్రం కోటేశ్వర్, దేవులపల్లి సదానందం, కోడం రవి ప్రకాష్, బిట్ల వెంకటేశ్వర్లు, పద్మశాలి సంఘాల నేతలు, కులస్తుల పాల్గొన్నారు.

# ములుగు లయన్స్ క్లబ్‌కు అవార్డులు



**ప్రజాపక్షం/ములుగు :** లయన్స్ ఇంటర్నేషనల్ 320 ఎఫ్ రెండవ రీజనల్ ప్రాంతీయ మహాసభ నిత్య బంకెట్ హాల్‌లో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రొసీడింగ్ ఆఫీసర్‌గా రీజినల్ చైర్‌పర్సన్ లయన్ డాక్టర్ ఎం పద్మజా దేవి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా మధ్య ప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రటరి పరికిపండ్ల నరహరి పాల్గొని మాట్లాడారు. 320ఎఫ్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ చంద్రశేఖర్ ఆర్య ప్రారంభించారు. రీజనల్ మీట్ కార్యక్రమంలో మూడు జోన్లలోని 10 క్లబ్‌ల అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులతో పాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యానర్ ప్రజెంటేషన్ ద్వారా వారి యొక్క సేవా కార్యక్రమాలను వివరించారు. రీజినల్ మీట్‌లో ములుగు లయన్స్ క్లబ్‌కు బెస్ట్ అధ్యక్షుడిగా లయన్ దొంతిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, బెస్ట్ కార్యదర్శిగా లయన్ చుంచు రమేష్, బెస్ట్ కోశాధికారిగా లయన్ ఆడెపు రాజులకు 12 అవార్డులు అందజేశారు. వీటితో పాటు ములుగు లయన్స్ క్లబ్ చేసిన కార్యక్రమాలకు తొమ్మిది అవార్డులు వరించాయి. ఫస్ట్ బెస్ట్ మెంబర్‌షిప్ గ్రోత్, బెస్ట్ క్యాలెండర్ ఈవెంట్స్, బెస్ట్ చైల్డ్ పూడ్ క్యాన్సల్, బెస్ట్ అవేర్‌నెస్, బెస్ట్ నీడ్ బేసిక్ ఆక్టివిటీ, బెస్ట్ ఎన్విరాన్‌మెంట్, ఫస్ట్ బెస్ట్ స్క్రబ్ బుక్, బెస్ట్ ఫోటో ఎగ్జిబిషన్, ఫస్ట్ రీచ్డ్ అవార్డులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా ములుగు లయన్స్ క్లబ్ సభ్యులు అందుకున్నారు. ఈ సందర్భంగా ములుగు లయన్స్ అధ్యక్షులు దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ములుగు లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో అవార్డులు వరించాయని, ఇక ముందు కూడా మేము మరింత బాధ్యతగా సేవా కార్యక్రమం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు లయన్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/కొడకండ్ల :** ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధరావత్ సురేష్ నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని రిజర్వాయర్ మత్తడి ద్వారా బయన్న వాగు లోకి గోదావరి జలాలను సోమవారం సంబంధిత అధికారులు విడుదల చేయగా కొడకండ్ల, నర్సింగాపురం సర్పంచ్‌లు దూలం మమత సతీష్‌గౌడ్, గోపాల్‌దాస్ లలితలతో కలిసి సురేష్ నాయక్ గోదావరి జలాలకు పూజలు నిర్వహించారు.అనంతరం సురేష్ నాయక్ మాట్లాడుతూ యాసంగి సీజన్‌లో బయన్న వాగు పరివాహక ప్రాంతంలోని రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి గోదావరి జలాలను ప్రత్యేక చొరవతో విడుదల చేయించడం జరిగిందన్నారు. వ్యవసాయ రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న తరుణంలో సమస్యను సర్పంచ్‌తో కలిసి ఎమ్మెల్యేకు వివరించగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి గోదావరి జలాలను రిజర్వాయర్ మత్తడి ద్వారా విడుదల చేయించి రైతు సంక్షేమానికి పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ప్రత్యేక చొరవ తీసుకుని గోదావరి జలాలు విడుదల చేయించిన ఎమ్మెల్యేకు రైతుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింగాపురం ఉప సర్పంచ్ రంగయ్య, మాజీ సర్పంచ్ మధుసూధన్, జిల్లా కార్యదర్శి బిక్షపతి, మండల యూత్ అద్యక్షులు యాకేష్, ఏఎంసీ డైరక్టర్లు రమేష్, వెంకన్న, వంశి, సీనియర్ నాయకులు వెంకన్న, వినోద్, మల్లేష్, ఎల్లయ్య, రాములు, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# వంద రోజులు పని కల్పించాల్సిందే : కలెక్టర్

### ప్రాధాన్యత పనులకు అవకాశం కల్పించాలి

**ప్రజాపక్షం/జనగామ :** ఉపాధి హామి పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో వంద రోజుల పని కల్పించాల్సిందే అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఉపాధి హామీ పనుల పురుగతిపై అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి సోమవారం హౌసింగ్ పిడి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు, ఎంపిడిఒ, ఎంపిఒ, ఎపిఒలతో కాన్ఫరెన్స్ హాల్‌లో సమీక్ష నిర్వయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో వేగం పెంచాలని, నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఉపాధి పనుల కల్పనలో భాగంఆ ఎక్కువ అవసరం గల పనులను గర్తించి వాటిపైనా దృష్టి సారించాలని, మండల స్థాయిలో ఎంపిడిఒలు, టిఎ కస్టర్ ల వారిగా మీటింగ్ ఏర్పాటు చేసి సర్పంచ్, ఉప సర్పంచ్, వార్ మెంబర్లను బాగస్వాములను చేయాలన్నారు. రైతుల బీడు పొలాల అభివృద్ధి పనులు, పొలాలకు వెళ్లే బాటలు, చెరువుల, కుంటలలో పూడికతీత కందకాలు తవ్వడంలో చేర్పించి ప్రతి గ్రామానికి 75 మందికి తగ్గకుండా కూలీలతో పనులు చేయించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లలో టాయిలెట్స్ నిర్మాణాలు, కమ్యూనిటి సోక్ ఫిట్స్, కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్ నిర్మాణాల లక్ష్యాలను సాధించాలన్నారు. వచ్చే వేసవికి తాగునీటి ఎద్దడి రాకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ ఇఇలను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ పిడి వసంత, అదనపు డిఆర్‌డిఎ నూరుద్దీన్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా చొరవ చూపాలి

**ప్రజాపక్షం/రఘునాథపల్లి :** ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు వార్షిక పరీక్షల పట్ల వారికున్న భయాన్ని ఉపాధ్యాయులు పోగొట్టేలా చర్యలు చేపట్టి 100శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలని జిల్లా అడిషనల్ కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి పింకేష్ కుమార్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌ను పింకేష్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అనేది విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐడియా ఆఫ్ షేరింగ్, హార్ట్ టు ఈజీ సబ్జెక్ట్ బోధన ఉండే విధంగా తరగతి గదిలో గణిత ఉపాధ్యాయులు అమలు చేయాలని ఆయన సూచించారు. ఈ తనిఖీలలో అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి రఘునందన్ రెడ్డి, ఇంచార్జి హెచ్ఎం నాగభూషణం, సిఆర్‌పి కనకయ్య, గణిత కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీనివాస్, రవీందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పురాతన దేవాలయంలో స్వచ్ఛభారత్



**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** మండల కేంద్రం శివారు వడ్డగూడెం గ్రామంలో ఎంతో పురాతన గంటల గుడి శివాలయంలో కేజీ తండాకు చెందిన లకావత్ రవీందర్ ఆర్థిక సహాయంతో మండల కేంద్రానికి చెందిన మాతరాజు కృష్ణరాజు గంటలగుడి ప్రాంతంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంతో పురాతనం గల గంటల గుడి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండడంతో గుడి ప్రాంతంపైన చెట్లతో శిథిలావస్థకు చేరడంతో అంతేగాకుండా ఎవరు పట్టించుకోకుండా ఉండడంతో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు గుప్తనిధుల కోసం శివలింగాన్ని సైతం పక్కకు జరిపి తవ్వడం జరిగిందని గ్రామస్థులు తెలిపారు. ఈ ఆలయాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతో పిచ్చి మొక్కలతో ప్రాంతమంతా నిండిపోవడంతో సామాజిక సేవకుడు కృష్ణంరాజు ముందుకు వచ్చి ఒకరోజు శుభ్రం చేయడం జరిగిందని ఈ విషయాన్ని కేజీ తండా చెందిన లకావత్ రవీందర్ నాయక్ తెలపడంతో వెంటనే కూలీలకు డబ్బులు చెల్లించడంతో ప్రాంతమంతా చెట్లను, చెదారాన్ని తొలగించారని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం, గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు సహకరించి పురాతన ఆలయాన్ని వెలుగులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

## బంగారు పతకాలు సాధించిన కానిస్టేబుల్ వీరన్న

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** రాజస్థాన్ అజ్మీర్‌లో జరిగిన ఏడో అంతర్జాతీయ మాస్టర అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ 2026, జనవరి 30 నుండి ఫిబ్రవరి 2 జరిగిన పోటీలలో కానిస్టేబుల్ వీరన్న బంగారు పతకాలు సాధించడం జరిగింది. వరంగల్ జిల్లా చెన్నారావుపేట్ ఉప్పరపల్లి జీడిగడ్డ తండాకు చెందిన గుగులోతు వీరన్న మూడు బంగారు పతకాలు సాధించి ఉప్పరపల్లి జీడిగడ్డ తండాకు దేశస్థాయిలో ఊరు పేరు కీర్తిని చాటారు. మూడు బంగారు పతకాలలో లాంగ్ జంప్‌లో బంగారు పతకం, ట్రిపుల్ జంప్ బంగారు పతకం, 4*100 బంగారు పతకం సాధించడం జరిగింది. అదేవిధంగా పోలీస్ డిపార్ట్‌మెంట్ నందు ఉద్యోగం చేసుకుంటూ తన కర్తవ్యాన్ని నెరవేర్చుకున్నాడు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, గ్రామానికి చెందిన పెద్దలు అతడిని అభినందించారు.

## జనగామలో బిఆర్ఎస్‌కు షాక్

**ప్రజాపక్షం/ జనగామ :** జనగామ మున్సిపాలిటీలో బిఆర్ఎస్‌కు షాక్ తగిలింది. ఆ పార్టీ నుండి 22వ వార్డు కౌన్సిలర్‌గా నామినేషన్ వేసిన బాల్దె అంజలి తన నామినేషన్‌ను ఉపసంహరించుకున్నారు. ఆ వార్డులు నలుగురు నామినేషన్ వేయగా బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ ఉప సంహరించుకోవడంతో మరో ఇద్దరు కూడా ఉపసంహరించుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది. దీనితో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కడకంచి బాలమణి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. బిఆర్ఎస్ అభ్యర్థి నామినేషన్ ఉపసంహరించుకోవడంతో బిఆర్ఎస్ వర్గాల్లో ఆందోళన నెలకొంది. పల్లా రాజేశ్వర్‌రెడ్డి విస్తృత ప్రచారం చేసిన రోజు నామినేషన్ ఉపసంహరించుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

## కేంద్ర బడ్జెట్‌లో ఒరిగిందేమీ లేదు




**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్ర బడ్జెట్‌లో వరంగల్‌కు ఒరిగిందేమీ లేదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు నిరసనగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని, గ్రామీణ అభివృద్ధికి వ్యవసాయ కూలీలకు వ్యతిరేకంగా ఉందని, రైతాంగానికి ఉపయోగపడే విధంగా లేదని, నిరుద్యోగ నిర్మూలనకు ఉద్యోగ కల్పనకు భరోసానివ్వలేదని,సామాజిక సంక్షేమానికి అనుకూలంగా లేదని విమర్శించారు. వరంగల్ జిల్లాకు ఈ బడ్జెట్‌లో కేటాయింపులు ఏమీ లేదని, కాకతీయ టెక్స్‌టైల్ పార్కుకు గతంలో పిఎం మిత్ర పథకం కింద ఎంపిక చేసి రూ.20 కోట్లు మాత్రమే విడుదల చేసి ఇప్పుడు దాని ప్రస్తావన లేకపోవడం విచారకరమన్నారు. ఈ ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు నలిగంటి రత్నమాల, జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్, ఎండి బషీర్, వలదాసు దుర్గయ్య, యారా ప్రశాంత్ ధర్మారపు సాంబమూర్తి, రామా సందీప్, గున్నాల ప్రభాకర్, అనిల్, వాణి, ఉపేందర్, కవిత, శ్రీనివాస్, వినోద, బర్ల రవి, రాజు, శంకర్, కొత్తూరు అనిల్, మంజుల , సమీనా పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్



**ప్రజాపక్షం/ వరంగల్ :** జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ ను వరంగల్ యాకుబ్‌పుర లోని టిజిటిడబ్ల్యూఆర్‌జెసిలో సోమవారం ఘనంగా నిర్వహించినట్లు వరంగల్ జిల్లా సోషల్ ఫోరం అధ్యక్షులు తాటిపాముల రమేష్, ప్రధాన కార్యదర్శి పోలేపల్లి రవి తెలిపారు . ఈ కార్యక్రమంలో 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పదవ తరగతి విద్యార్థులలో నూతన చైతన్యాన్ని తీసుకొని రావడమే కాకుండా , సబ్జెక్టుపై అభిరుచిని పెంచిందని వారు తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ భూక్య హేమంత్ మాట్లాడుతూ రాబోయే పదవ తరగతి పరీక్షల్లో ఈ టాలెంట్ టెస్ట్‌బాగా ఉపయోగపడుతుందని అన్నారు . సొంత ఖర్చులతోటి భోజనాలను, నగదు బహుమతులను అందించిన సోషల్ ఫోరం బాధ్యులను అధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎంఏ సృజన్ తేజ, జిసిడిఒ ఫ్లోరెన్స్, డిసిఇబి సెక్రెటరీ కృష్ణమూర్తి, ఎసిజి అరుణ, సోషల్ ఫోరం కోశాధికారి ఆమంచ రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా సోషల్ ఫోరం గౌరవ అధ్యక్షులు మంగ రాజన్న, అసోసియేట్ అధ్యక్షులు సాంబమూర్తి, భూపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు బిక్షపతి, చిట్టిబోతుల సంపత్ , గుడివాడ అశోక్, చిలువేరు శ్రీనివాస్, హరిలాల్ , రాజేందర్, మహిళా ఉపాధ్యక్షురాలు సురేఖ, సంధ్య, శ్రీదేవి పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా నాగూర్ల



**నడికూడ/ ప్రజాపక్షం:** హైదరాబాదులోని తెలంగాణ ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్, డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు నీలగిరి హనుమంతరావు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో తెలంగాణ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్,డీలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నాగూర్ల వెంకటేశ్వర్లు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రామడుగు మనోహర్,రాష్ట్ర కోశాధికారిగా సిద్ది నాగరాజులను రాష్ట్ర కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎంపికైనటువంటి నాగుర్ల వెంకటేశ్వర్లకు,నూతన కార్యవర్గానికి డీలర్స్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ప్రమాణస్వీకారం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతుల డీలర్ల సంక్షేమము అభివృద్ధి ధ్యేయంగా పని చేస్తానని,రైతులకు సకాలంలో నాణ్యమైనటువంటి విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు అందే విధంగా కృషి చేస్తానని తనపై నమ్మకం ఉంచి తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నటువంటి డీలర్స్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసోసియేషన్ నుండి రవీందర్ రెడ్డి, మల్లేశం, జలంధర్,వరంగల్ నుండి సత్యనారాయణ రెడ్డి,కేదారి,నాగరాజు,రాజేందర్ రెడ్డి, రామచంద్రా రెడ్డి,ఖమ్మం నుండి రాంబ్రహ్మం, నాగేశ్వరరావు,నాగేందర్, హైదరాబాద్ నుండి మునాఫ్, వివిధ జిల్లాల నుండి పెద్ద ఎత్తున డీలర్స్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కొరత లేదు..యాప్ ద్వారానే బుకింగ్

### మండల వ్యవసాయాధికారి నాగరాజు

**ప్రజాపక్షం/నెక్కొండ :** రైతుల ఇబ్బందులను తగ్గించేందుకు ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్‌ను సోమవారం నుండి ప్రారంభించినట్లు మండల వ్యవసాయాధికారి ఏ నాగరాజు తెలిపారు. యాసంగి సీజన్‌కు ఎలాంటి యూరియా కొరత లేదని, ఇప్పటికే 70 శాతం యూరియా సరఫరా పూర్తయ్యిందని స్పష్టం చేశారు. రైతులు గూగుల్ ప్లే స్టోర్‌లో ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని తమ పంట విస్తీర్ణ వివరాలు నమోదు చేసి ఇష్టమైన లేదా సమీపంలోని ఎరువుల డీలర్ వద్ద యూరియా బస్తాలు బుక్ చేసుకోవచ్చన్నారు. బుకింగ్ చేసిన 24 గంటల్లోపు డీలర్ వద్దకు వెళ్ళి యూరియా తీసుకోవాలని, లేకపోతే బుకింగ్ రద్దవుతుందని తెలిపారు. పంట విస్తీర్ణాన్ని బట్టి యూరియా బస్తాలను దఫాల వారీగా పంపిణీ చేస్తామని చెప్పారు. స్మార్ట్ ఫోన్ లేని రైతులు గ్రామంలోని యువత, ఎరువుల డీలర్లు లేదా వ్యవసాయ విస్తరణ అధికారి సహాయంతో బుకింగ్ చేసుకోవచ్చన్నారు. పాస్‌బుక్ నెంబర్, ఫోన్ నెంబర్ ఉంటే సరిపోతుందని తెలిపారు. ఈ యాప్ ద్వారా బుక్ చేసిన యూరియా మరెవరికి వెళ్లే అవకాశం ఉండదని, రైతులు నిశ్చింతగా యూరియా పొందవచ్చని ఆయన భరోసా ఇచ్చారు. ఎలాంటి సమస్యలు వచ్చినా సంబంధిత ఏఈఓ లేదా మండల వ్యవసాయాధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## జాతీయ స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు విద్యార్థి ఎంపిక

**ప్రజాపక్షం/ నర్సంపేట :** జాతీయ స్థాయి రగ్బీ క్రీడా పోటీలకు ఎంపికైన గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థి అక్షిత్ ను అభినందించిన గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, వ్యవస్థాపకులు డాక్టర్ వేములపల్లి సుబ్బారావు సోమవారం అభినందించారు. జనవరి 22 నుండి 24వ తేది వరకు మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎస్‌జిఎఫ్ అండర్ 14 సంవత్సరాల బాలుర రగ్బీ క్రీడా పోటీల్లో వరంగల్ జిల్లా రగ్బీ జట్టుకు ప్రాతినిధ్యం వహించి ఉత్తమ ప్రతిభ కనబరచి వరంగల్ జిల్లా జట్టు ద్వితీయ స్థానం గెలుపొందడంలో కీలక పాత్ర పోషించి జాతీయ స్థాయి రగ్బీ పోటీలకు సెలెక్ట్ అయిన గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థి గుగులోతు అక్షత్ ను గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్, వ్యవస్థాపకులు డాక్టర్ వేములపల్లి సుబ్బారావు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ క్రమశిక్షణ గల విద్యార్థులుగా అభివృద్ధి చెందడానికి క్రీడలు



ఎంతగానో ఉపయోగపడుతాయని, మా పాఠశాలలలో విద్యార్థులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో క్రీడలను కూడా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి డిజి స్కూల్ ప్రిన్సిపల్ కొత్తపల్లి ప్రవీణ్ కుమార్, వ్యాయామ విద్య ఉపాధ్యాయులు యాట రవికుమార్, మాదాసి అజయ్ కుమార్, వర్స అఖిల, మద్దెల సంధ్య , ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు బడ్జెట్ పెంచాలి

### కేంద్ర బడ్జెట్‌ను సవరించాలి

### ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్



**ప్రజాపక్షం/ వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ ప్రయోజనాలను కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెట్టే విధంగా ఉందని తక్షణమే బడ్జెట్‌ను సవరించి దేశీయ వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి గ్రామీణ మౌలిక సదుపాయాలకు ఉపాధికి నిధులను పెంచాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డి మాండ్ చేశారు. సోమవారం ఎంసిపిఐ(యు) నగ ర కమిటీ ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ వ రంగల్ చౌరస్తాలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ పేరుతో ప్రచార ఆర్భాటం చేస్తూ లక్షల కోట్ల రూపాయల బడ్జెట్ ప్రవేశపెట్టామని, గొప్పలు చెప్పుకుంటున్న మోదీ ప్రభుత్వం ఆచరణలో సంస్కరణల వేగవంతం పేరుతో ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగాలను, సంపదను, ఆస్తులను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కుట్ర పన్నిందన్నారు. ఈ క్రమంలో పట్టణీకరణ పేరుతో వివిధ రకాల సేవలను రద్దుచేసి కమర్షియల్ గా మార్చి వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్పత్తి రంగాలైన రైతుల వ్యవసాయాన్ని, దేశీయ పరిశ్రమలను దివాలా తీయించే విధంగా విధానాలను రూపొందించి కార్పొరేట్ వ్యవసాయాన్ని విదేశీ పెట్టుబడుదారులను ప్రోత్సహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు అందులో భాగంగానే బడ్జెట్ కేటాయింపులు జరిగాయని అన్నారు. గ్రామీణ ఉపాధికి మౌలిక సదుపాయాలకు తగిన విధమైన కేటాయింపులు జరుపకపోవడం సిగ్గుచేటు అన్నారు. బడ్జెట్లో దేశ ప్రయోజనాలకు అభివృద్ధికి అనుగుణంగా సమతుల్యత పాటించి కేటాయింపులు జరపాలని, ప్రాధాన్యత రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నగర కార్యదర్శి సాగర్, జిల్లా సహాయ కార్యదర్శి ప్రతాప్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జగదీశ్వర్, రామస్వామి, ఏరియా కార్యదర్శులు ఐతం నాగేష్, మహమ్మద్ మెహబూబ్ పాషా, పరిమళ గోవర్ధన్ రాజు, నగర నాయకులు మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, నలివెల రవి, జిల్లా కమిటీ సభ్యులు మహమ్మద్ ఇస్మాయిల్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితుడికి రక్తదానం

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** మెగా పవర్ స్టార్ రాంచరణ్‌కు ప్రిన్స్ జన్మించిన సందర్భంగా క్యాన్సర్ తో బాధపడుతూ అత్యవసరంగా రక్త సహాయం కొరకు వారం రోజులుగా ప్రయత్నం చేస్తున్న కరీంనగర్ వాస్తవ్యులు శ్రీనివాస్‌కు రామ్ చరణ్ యువత జిల్లా అధ్యక్షుడు బొక్క నిరంజన్ నెంబర్ సేకరించిన సహాయం కోరగా, ప్రతిభ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న అతనికి నాలుగు యూనిట్ల బ్లడ్ అవసరం ఉండగా తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత ప్రధాన కార్యదర్శి బెదర వీరన్న వరంగల్ జిల్లా రామ్‌చరణ్ యువత జిల్లా అధ్యక్షుడు బొక్క నిరంజన్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారిలో వరంగల్ జిల్లా చిరంజీవి యువత వర్కింగ్ అధ్యక్షుడు బుద్ధ తిరుమల్ వరుణ్ తేజ్, జిల్లా అధ్యక్షులు కట్కూరి వంశీ, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ జన్ను నరేష్‌లు రక్తదానం చేసిన సందర్భంగా వారి సతీమణి సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా రామ్ చరణ్ యువత వరంగల్ జిల్లా అధ్యక్షుడు నిరంజన్‌కు, రక్తదాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## స్టేట్ లెవెల్ టాలెంట్ టెస్ట్‌కు ఎంపిక



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండలంలోని ఊకల్ గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి బి విష్ణు వరంగల్ జిల్లాలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ యాకుబ్‌పుర స్కూల్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో మూడవ బహుమతి సాధించి రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్టుకు ఎంపికయ్యారు. ఇదే పాఠశాల నుండి గత సంవత్సరం కూడా స్టేట్ లెవెల్ సోషల్ టాలెంట్ టెస్టుకు ఎంపికయ్యాడు. విద్యార్థి విష్ణును గైడ్ టీచర్ సంకూరి రాజును సోమవారం మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫోరం జిల్లా అధ్యక్షుడు తాటిపాముల రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కప్ పోటీలను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/రాయపర్తి :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 6, 7వ తేదీలలో నిర్వహించే మండల స్థాయి సిఎం కప్ పోటీలను యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల అభివృద్ధి అధికారి కిషన్, మండల తహసీల్దారు శ్రీనివాస్, మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు కృష్ణమూర్తి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ సిఎం కప్ పోటీలలో వాలీబాల్, కబడ్డీ, యోగా, కోకో, అథ్లెటిక్స్, ఫుట్‌బాల్ వంటి క్రీడలు నిర్వహించబడుతాయని తెలిపారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఆన్‌లైన్ ధృవపత్రం, ఆధార్ కార్డుతో శుక్రవారం ఉదయం 9గంటలకు పాఠశాలకు హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్లు కొమ్ము శ్రీనివాస్, నాగరాజు, అన్వర్, సమ్మయ్య, సందీప్, నరేష్, రమేష్, రామ్మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## యాప్ ద్వారా యూరియాను బుక్ చేసుకోవాలి

### వ్యవసాయ అధికారిణి అనురాధ

**ప్రజాపక్షం/ నర్సంపేట :** ప్రతి రైతు యూరియా, ఎరువులు కావాలంటే తప్పనిసరిగానే యాప్‌ద్వారానే బుక్ చేసుకోవాలని వరంగల్ జిల్లా వ్యవసాయాధికారి అనురాధ అన్నారు. నర్సంపేట ప్యాక్స్‌లో ఎరువుల యాప్ ద్వారా యూరియా విక్రయాలను సోమవారం పరిశీలించారు. ఎరువుల యాప్ ఎలా ఉందని అక్కడ ఉన్న రైతులను అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ సెల్ ఫోన్ ఉపయోగించే ప్రతి రైతు ఎరువుల యాప్‌ను ఇన్ స్టాల్ చేసుకొని యూరియా బుక్ చేసుకోవాలని, ఫోన్ అందుబాటులో లేని రైతులు ప్యాక్స్ కానీ ప్రైవేట్ షాప్‌కి కానీ వారి ఆధార్ కార్డ్ తీసుకుని వెళితే అక్కడ ఉన్న ఎఇఒ కానీ వాలంటీర్ మీకు బుకింగ్ చేసుకోవడంలో సహాయం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, ఏఇఒలు త్రివేణి వినయ్‌కుమార్, సొసైటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్‌లో 28వ వార్డులో ఇంటింటి ప్రచారం

ప్రజాపక్షం మెదక్ : మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా మెదక్ జిల్లా కేంద్రంలోని 28 వ వార్డు లో బిఆర్ ఎస్ అభ్యర్థి బండి పూజ నరేష్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ వార్డులో సమస్యలపై ప్రతేక దృష్టి సారించి పరిష్కారిస్తానని తెలిపారు. ప్రతి ఇంటికి అండగా ఉంటానని పేర్కొన్నారు. మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆమె వెంట పెద్ద ఎత్తున మహిళలు పార్టీ నాయ కులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు నివాళ్లు అర్పించిన అధికారులు...



ప్రజాపక్షం/సిద్దిపేటఅర్బన్:నిజామాబాద్ జిల్లాలో విధి నిర్వహణలో భాగంగా గంజాయి స్మగ్లర్ల దాడిలో వీర మరణం పొందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య చిత్ర పటా నికి సోమవారం సిద్దిపేట జిల్లా ఎక్సైజ్ పోలీస్ శాఖ అధికారులు ఘనంగా నివాళ్లు అర్పిం చారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐలు శ్రీని వాస్,శ్రీధర్,సరితలు మాట్లాడుతూ విధి నిర్వ హణలో ప్రాణాలు అర్పించిన కుమారి సౌమ్య త్యాగం ఎక్సైజ్ శాఖకు మాత్రమే కాకుండా సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా గంజాయి స్మగ్లింగ్ వంటి అక్రమ కార్యకలా పాలపై మరింత కఠిన చర్యలు తీసుకుంటా మని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు విజయ్,కిరణ్,శ్రీనివాస్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10వ వార్డులో మాదవి ఎన్నికల ప్రచారం

ప్రజాపక్షం/రామాయంపేట:రామాయంపేట మున్సిపాలిటి 10వ వార్డులో బిఆర్ఎస్ అభ్యర్థి మద్దెల మాదవి రమేష్‌లు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ఆడబి డ్డను ఆశీర్వదించాలని వేడుకున్నారు. గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. మాదవి భర్త సీనియర్ బిఆర్ఎస్ నాయకులు మద్దెల రమేష్ స్థానికంగా వ్యాపారి కావడం అందరితో కలుపుగోలుగా ఉండడం వారికి ఊరటనిచ్చే అంశం. కాంగ్రెస్, బిజెపి అభ్య ర్థుల కంటే ప్రచారంలో ముందున్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం 10వ వార్డులో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళలు తరలివచ్చి బిఆర్ఎస్‌కు మద్దతు తెలుపడంతో గెలుపుపై మద్దెల మాదవి రమేష్ లకు దీమా పెరిగిందని చెప్పవచ్చు.



# ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టిన ప్రజలు

ప్రజాపక్షం/టేక్మాల్:ప్రతిపక్షాలైన బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా ప్రజల మన్నన పొందలేకపోతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షుడు నిమ్మ రమేష్ అన్నారు. సోమవారం ఆయన మాట్లా డుతూ, ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లోనే ప్రజా తీర్పు స్పష్టమైంది. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని ఆ ఎన్నికల ఫలితాలు నిరూపించాయని తెలిపారు. దొంగలు దొంగలని అరుస్తూ భుజాలు తడుముకున్నట్లుగా, సీటు విచారణకు సహకరించి నిజాయితీని నిరూపించుకోకపోవడం, ధర్నాలు చేయడం ప్రజలకు విడ్డూరంగా కనిపిస్తోంది. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఎన్ని ఇబ్బందులు సృష్టించినా, ప్రజలు మాత్రం కాంగ్రెస్‌కే అండగా నిలుస్తున్నాయన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్ని కల్లో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ స్థానాలు ఖాయమనే నమ్మకం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా ఆందోల్ నగర పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ అన్ని వార్డులను గెలుచు కుని ఘన విజయం సాధించనుందని పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఈ విజయం ద్వారా అక్కడి ఓటర్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజ నర్సింహ కి అభివృద్ధికి కానుకగా విజయాన్ని అందించబో తున్నారని పేర్కొన్నారు.

# 12న దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/కొల్చారం:ఈనెల 12వ తేదీన దేశ వ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కోశాధికారి కే.నర్సమ్మ అన్నారు.సోమ వారం కొల్చారం మండలం లో గ్రామ పంచాయతీ కార్మి కులు ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మి కులు పోరాడి సాధించుకున్న 29 రకాల కార్మిక చట్టాలను కేంద్ర బీజేపీ ప్రభుత్వం రద్దు చేసి 4 లేబర్ కోడులను అమ ల్లోకితీసుకువచ్చిందన్నారు. కార్మికులు తమ హక్కులు సాధించుకోవడానికి ఈ చట్టాలు కనీస వేతనం, పిఎఫ్ ఈఎస్ఐ, ఇతర హక్కులు సాధించుకొని కార్మికులు తమ హక్కులను పొందుతున్నారు. ఇప్పుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ యజమానులకు అనుకూలంగా చట్టాలను రద్దు చేసి వాటి స్థానం లో లేబర్ కోడులను అమల్లోకి తీసు కువచ్చి కార్మికులకు తీవ్ర నష్టం చేస్తుందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికుల కు గత 3,4 నెలలుగా జీతాలు చెల్లించడం లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2వ పిఆర్సీ లో గ్రామ పంచాయతీ కార్మికుల కు అమలు చేయాలని, జీవో నెంబర్ 51 ను రద్దు చేయాలని, ఆన్‌లైన్ లో పేర్లు నమోదు కాని గ్రామ పంచాయతీ కార్మికుల పేర్లను ఆన్ లైన్ చేయాలని, గ్రామ పంచాయతీ కార్మికుల కు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలని, యూనిఫామ్ సబ్బులు నూనెలు బెల్లం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. వీటి తో పాటు కార్మికులకు కనీస వేతనం రూ. 26 వేల రూపా యలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఫిబ్ర వరి 12న సమ్మె జరుగుతుందని అన్నారు. మండలం లో ఉన్న కార్మికులు అందరూ తప్పకుండా పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మల్లేశం, లక్ష్మణ్, నాగరాజు, ప్రభాకర్, శేకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజావాణి




ప్రజాపక్షం / సంగారెడ్డి :ప్రజల సమస్యలకు తక్షణ పరి ష్కారం అందించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి, (గెవెన్స్‌డే) కార్యాక్ర మాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు ఎస్పీ రఘునందన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన పర్యాదుదారుల నుంచి స్వయంగా పిర్యాదులను స్వీకరించి వారి సమస్యలను శ్రద్ధగా విన్నారు. పిర్యాదులకు సంబందించిన అంశాలపై సంబందిత ఎస్‌హెచ్ఓ లతో పోన్ ద్వారా మాట్లాడి వివ రాలు తెలుసుకుని ప్రతి కేసును నిష్పక్ష పాతంగా విచారణ జరిపి బాదితులకు పూర్తి న్యాయం చేకూర్చలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలకు పరి ష్కారం లభించని సందర్భాల్లో ఏలాంటి భయాలు,,ఒత్తి ళ్లకు లోను కాకుండా జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వ హించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి పిర్యా దును ప్రత్యేక్షంగా పర్యవేక్షిస్తూ త్వరితగతిన పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్‌కు మద్దతుగా తరలివచ్చిన జనం..



ప్రజాపక్షం/రామాయంపేట:మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. పట్ట ణంలోని 1వ వార్డులో గజవాడ లావణ్య నాగరాజు, 7వ వార్డులో గజవాడ నాగరా జులు సోమవారం ఎన్నికల ప్రచారం చేప ట్టారు. వారికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి నీరాజనాలు పలికారు. ఈసంద ర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రేస్‌కు పట్టం కడితే రామాయం పేట అభివృద్ధి చెందుతుందన్నారు. తమపై నమ్మకం ఉంచి టికెట్లు కేటాయించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, ఎమ్మెల్యే రోహిత్‌రావులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. వార్డుల్లో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామని గజ వాడ నాగరాజు తెలిపారు. ఆడబిడ్డ జన్మిస్తే 25వేల రూపా యల ఫిక్స్‌డ్ డిపాజిట్, గృహనిర్మాణాలకు ఆర్థిక సహాయం అందిస్తామన్నారు. గొలిపర్తిలో కోటమ్మ దేవా లయం వద్ద గ్రామస్థులు సమావేశమై నాగరాజుకు మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ చిటుకుల మైపాల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తేనే రామాయంపేట అభివృద్ధి చెందుతుందని, ఎమ్మెల్యే సహ కారంతో నిదులు తీసుకువచ్చి పనులు చేపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో చింతల స్వామి, తొంటవాలి యాదగిరి, పచ్చంటి రాము, రవీందర్‌రెడ్డి, చిలుక స్వామి, బైరం శ్రీని వాస్‌తో పాటు గొలిపర్తితో పాటు రామాయంపేట 1వ వార్డు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం... నిస్వార్థ అభ్యర్థులనే గెలిపించండి




ప్రజాపక్షం/గజ్వేల్:పేదల సంక్షేమం, వార్డు అభివృద్ధి కోసం నిజా యితీ, నిస్వార్థం, సేవా భావం కలిగిన అభ్యర్థులను గెలిపించాలని ప్యాక్స్ చైర్మన్ రవీందర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ ప రిధిలోని 2వ వార్డు అభ్యర్థి గోలి మమత సంతోష్ గుప్తకు మద్దతుగా మండల పార్టీ ఉపాధ్యక్షులు రఘుపతి రెడ్డితో కలిసి ఆయన ఇం టింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ని స్వార్థంగా పేదలకు అందుబాటులో ఉంటూ సొంత డబ్బును వెచ్చి స్తున్న గోలి మమత సంతోష్ గుప్తను ఓటుతో ఆశీర్వదించాలని కోరా రు. వారిని గెలిపిస్తే భవిష్యత్తులో వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించడంతోపాటు అవసరమైన పక్షంలో సొంత నిధులు వెచ్చించి ఆదుకోనున్నట్లు చెప్పారు. గత కెసిఆర్ ప్రభుత్వ హాయాంలో గజ్వేల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందినట్లు గుర్తు చేశారు.

## ఘనంగా మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు



ప్రజాపక్షం/కొడిపల్లి:మండల పరిధిలోని బూరుగడ్డ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం జాతర ఉత్సవాల్లో భాగంగా ఒగ్గు పూజారులు ఒగ్గు శే ఖర్ బృందం ఆధ్వర్యంలో మల్లన్న స్వామి కళ్యాణం, అగ్నిగుండా లు, ఉక్కు గొలుసు తెంపుట, బోనాలు ఒగ్గు కథ కన్నుల పండుగగా నిర్వహించారు. జాతర ఉత్సవాలకు పరిసర గ్రామాల ప్రజలు భారీ సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద గ్రామానికి చెందిన గొల్ల పాపయ్య అన్నదాన కార్యక్రమం నిర్వహిం చారు. జాతర ఉత్సవాలకు సర్వంచ్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చం ద్రం కృష్ణ గౌడ్ హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్ల కురుమ యాదవ సంఘం ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గొల్లశే కులు సంఘం సభ్యులతో కలిసి కృష్ణ గౌడ్ ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, శ్రీ మల్లి కార్జున స్వామి కృపాకటాక్షాలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాల న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొల్లశేకులు శ్రీ గొల్ల కుర్మ యాదవ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు, ఉప సర్పంచ్ తాటి ఆంజనేయులు, వార్డు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి ఆడబిడ్డగా నన్ను దీవించి అవకాశం ఇవ్వండి

ప్రజాపక్షం/నర్సాపూర్:నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు నుంచి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బీజేపీ పార్టీ అభ్యర్థి ఎర్ర గుళ్ల రాజమణి లను మీ ఇంటి ఆడ బిడ్డగా నన్ను ఆశీర్వదించి అవ కాశం ఇవ్వాలంటూ సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి వార్డులో ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎర్ర గొళ్ల.రాజమణి మాట్లాడుతూ, ఆడబిడ్డగా నన్ను ఒక్కసారి ఆశీర్వ దించి మీ అమూల్యమైన ఓటు వేసి మీ ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న నన్ను దీవించి గెలిపించాలంటూ నర్సాపూర్ పట్టణంలోని 4వ వార్డులో మహిళలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అదే విధంగా కౌన్సిలర్ గా గెలిపిస్తే 4వ వార్డును అన్ని రంగాలలో అభివృద్ధి చేసి మీ ముందు ఉంచుతానని ఇచ్చిన మాట ప్రకారం వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నాగేష్, నీరుడు చంద్రయ్య, మహేష్, బాబాయ్ శ్రీనివాస్ గౌడ్ తో కుటుంబ సభ్యులు మహిళలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్‌పి పార్టీలో చేరికలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** తీన్మార్ మల్లన్న స్థాపించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్పీ) లోకి సోమవారం నిజాంపేట లో జిల్లా అధ్యక్షులు యదా గౌడ్ చేతుల మీదుగా పలువురు యువత కండువా కప్పుకొని పార్టీ లో చేరారు. బీసీ, ఎస్సీ, మైనార్టీల కోసం తీన్మార్ మల్లన్న పోరాటం చేస్తున్నాడని తము కూడా మల్లన్న తో పని చేస్తామని తెలిపారు. రాష్ట్ర కార్యదర్శి బసవపురం నగేష్, చెంగుంట మండల అధ్యక్షులు సిద్ధ గౌడ్, గాండ్ల కుమార్ ఉన్నారు.

## గ్రామాన్ని నందనవనంగా చేస్తా

**ప్రజాపక్షం/కొల్చారం:** ప్రజలు నాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేస్తుకుంటా ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను ఐదేళ్ల కాలం లో గ్రామాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతా అని కొల్చారం మండలం రాంపూర్ సర్పంచ్ నెల్లి సంగమేశ్వర్ (రాజు) అన్నారు. సోమవారం గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం 10 లక్షలు మంజూరు అయ్యాయి. ప్రహరీ నిర్మాణం కోసం సర్పంచ్ సంగమేశ్వర్ భూమి పూజ చేసి, ముగ్గుపోసి పనులు ప్రారంభించారు. అనంతరం మహిళ సమాఖ్య భవన నిర్మాణం కోసం గ్రామంలో రెండు చోట్ల స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ మారుతి, ఉప సర్పంచ్ శ్రీశైలం, వార్డు సభ్యులు మధు, నాయకులు పోచయ్య, మోహన్, గోవర్ధన్ రెడ్డి, విఠల్ రెడ్డి, గురు ప్రసాద్, రవి ముదిరాజ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు అరుగొండ వెంకటరమణ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకలో ఐదు నామినేషన్ ఉపసంహరణ

**ప్రజాపక్షం/దుబ్బాక:** దుబ్బాక మున్సిపాలిటీ ఎన్నికలలో నామినేషన్ వేసిన అభ్యర్థుల్లో సోమవారం ఐదుగురు తమ నామినేషన్ ఉపసంహరించుకున్నట్లు ఎన్నికల అధికారి రమేష్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం 121 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. మంగళవారం నామినేషన్ల ఉపసంహరణ చివరి రోజు కావడంతో మరి కొంత మంది అభ్యర్థులు పోటీ నుంచి తప్పుకునే అవకాశం ఉందని ఎన్నికల అధికారులు భావిస్తున్నారు. ఆయా పార్టీలకు చెందిన అభ్యర్థులు ఆయా వార్డులో ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు.

## పేదలకు అందుబాటులో ఉండి సేవలందిస్తా

**ప్రజాపక్షం/గజ్వేల్:** పేదలకు అందుబాటులో ఉండి నిస్వార్థంగా సేవలందిస్తామని లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్, నాల్గవ వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మార్కంటి వరలక్ష్మి కనకయ్య పేర్కొన్నారు. సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించిన సందర్భంగా వారు మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పేదల అభ్యున్నతికి కృషి చేయగా, మరోసారి ఆశీర్వదిస్తే వార్డులోని పెండింగ్ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా అంతర్గత రోడ్లు, విద్యుత్, తాగునీటి సమస్యలు పరిష్కరించగా, కూడు, గూడు, గుడ్డ లేని పేదలను లక్ష్మి ఫౌండేషన్ ద్వారా ఆదుకున్నట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా మంచి ఆశయంతో పని చేస్తున్న తమను గెలిపిస్తే మీ కుటుంబ సభ్యుడిగా నిరంతరం అందుబాటులో ఉంటామని వివరించారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

**ప్రజాపక్షం/టేక్మాల్:** టేక్మాల్ మోడల్ స్కూల్‌లో విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి ఒక్క రోజు తమ తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. ప్రతి రోజు పుస్తకాలతో కుస్తీ పట్టి చదువుకునే విద్యార్థులు ఉపాధ్యాయులుగా కొలువుదీరారు. నిత్యం పాఠశాలకు వెళ్లి చదువుకునే విద్యార్థులు పోటీతత్వంతో చదువులు చెప్పారు. తమలో ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించేందుకు స్వయం పాలన దినోత్సవాన్ని వేదికగా చేసుకుని చదువులు చెప్పారు. నాయకత్వ లక్షణాలను కనబర్చడానికి వివిధ పదవులలో విద్యార్థులు చక్కగా వ్యవహరించారు. కలెక్టర్ గా నైత్రిక, డీఈవోగా హర్షవర్ధన్ రెడ్డి, ఎంఈవో ఆరాధ్య, ప్రిన్సిపాల్ గా సేవిత్ విహారి లు వ్యవహరించారు. విద్యార్థులు బోధిస్తున్న తీరుతెన్నులను పాఠశాల ప్రిన్సిపాల్ సుంకరి సాయిలు పర్యవేక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకు బోధన తీరును పరిశీలించారు. స్వయం



పాలన దినోత్సవంతో పాఠశాలలో విద్యార్థులు సందడి చేశారు. ప్రతి రోజు స్కూల్ యూనిఫామ్ లో వచ్చే విద్యార్థులు సీతాకోక చిలుకల వలే రంగు రంగుల వస్త్రధారణలతో రావడంతో పండుగ వాతావరణం నెలకొంది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన చేసిన బోధన తీరును పరిశీలించిన వారి ప్రతిభ ఆధారంగా ఉత్తమ ప్రతిభావంతులను గుర్తించారు.

## మున్సిపల్ ఎన్నికలను... ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్

**ప్రజాపక్షం/గజ్వేల్:** గజ్వేల్ మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకోగా, అభ్యర్థుల గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి కుటుంబం ఇంటింటిని చుట్టేస్తూ చెమటోడ్చుతున్నారు. ఎన్నికల ప్రక్రియ ప్రారంభం నుండి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న ఆయన గ్రూపులకతీతంగా అభ్యర్థుల ఎంపికలో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వడం కలసి వస్తోంది. ప్రతి అంశంలోనూ ఆచితూచి అడుగులు వేస్తున్న ఆయన కుల మతాలకు అతీతంగా తమ అభ్యర్థులకు ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూండడం కలిసి వచ్చే అంశంగా మారింది. మున్సిపల్ పరిధిలోని 20 వార్డుల్లో స్థానిక అంశాలపై అవగాహన కలిగిన వ్యక్తులకే అవకాశం కల్పించగా, తనదైన శైలిలో సీఎం రేవంత్ రెడ్డి నుండి నిధులు సాధిస్తూ అభివృద్ధికి పెద్ద పీట వేస్తుండడం శుభ పరిణామం. కాగా ఉప్పు నిప్పులా ఉన్న పలువురు కాంగ్రెస్ నేతలు ఐక్యంగా ముందుకెళ్తూ కాంగ్రెస్ సర్కార్ చేపడుతున్న సంక్షేమ పథకాలపై ప్రజలను చైతన్యం పరిచి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని అభ్యర్థిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డితో పాటు ఆయన సతీమణి మధుశ్రీ, కూతురు సిద్దిపేట డిసిసి అధ్యక్షులు అంక్షా రెడ్డి గత బిఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో అవినీతి, ప్రజలకు అందుబాటులో ఉండని స్థానిక ఎమ్మెల్యే కెసిఆర్ పై నిప్పులు కక్కుతున్నారు. గత రెండేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వ సొమ్మును మెక్కుతుండగా, బిఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే ఎలాంటి ప్రయోజనం ఉండదని వారు ఇంటింటి



ప్రచారంలో స్పష్టం చేస్తున్నారు. తనకు ఎలాంటి పదవులు లేనప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తుండగా, గజ్వేల్ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతానని మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పేర్కొంటున్నారు. ముఖ్యంగా మున్సిపల్ అభివృద్ధి లక్ష్యంగా నిధులు సాధించడంతోపాటు సర్వం కోల్పోయిన ముంపు బాధితుల సమస్యల పరిష్కారంలో తన వంతు పాత్ర ఉంటుందని తెలిపారు. ప్రజల జీవితాల్లో ప్రత్యక్ష మార్పు తెచ్చే విధంగా దృష్టి పెట్టడంతోపాటు అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పథకాలతో పాటు పేదల వ్యక్తిగత పథకాలకు ప్రాధాన్యత ఇచ్చి అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, రేషన్ కార్డులు వర్తింపజేయనున్నట్లు చెప్పారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని ఆశీర్వదించాలని గజ్వేల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సిద్దిపేట మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా యాదగిరి

**ప్రజాపక్షం/సిద్దిపేట:** సిద్దిపేట మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడిగా నీలం యాదగిరి, ఉపాధ్యక్షులుగా ఆకుల కిష్టయ్యలు, సహాయ కార్యదర్శిగా చెంది సత్యనారాయణ, కోశాదికారిగా కెఆర్ సురేందర్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ప్రధాన కార్యదర్శి నాయకం సత్తయ్య,ఆకుల బాలయ్యల మధ్య పోటీ జరిగింది. నాయకం సత్తయ్య సమీప ప్రత్యర్థి ఆకుల బాలయ్యపై ఘన విజయం సాధించారు. కార్యవర్గ సభ్యులుగా పెట్టుగారి శ్రీనివాస్. ఆకుల దేవేందర్. కర్రు శ్రీనివాస్. ధర్మారం రమేశ్. రెండ్ల శ్రీనివాస్, ఆర్థిక సభ్యులుగా బుస్సా మన్‌మోహన్, మడిపల్లి బాలయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. మున్నూరుకాపు సలహా సంఘం సభ్యులు భూశెట్టి భూమయ్య, నాయకం తిరుపతి, బుస్సా శ్రీనివాస్, ఆకుల మల్లేశంలు ఆధ్వర్యంలో ఎన్నికలు జరిగాయి. అనంతరం నూతన కార్యవర్గంచే



ప్రమాణ స్వీకారం చేయించారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు నీలం యాదగిరి మాట్లాడుతూ మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. క్లబ్ గౌరవ సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తానన్నారు. తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు క్లబ్ సభ్యులను కృతజ్ఞతలు తెలిపారు.

## పేదవాడి కడుపు నింపడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**ప్రజాపక్షం/గజ్వేల్:** సమాజంలో ప్రతి పేద గౌరవంగా బ్రతకాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు నాల్గవ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి మహమ్మద్ షరీఫ్ పేర్కొన్నారు. సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం చేసిన సందర్భంగా మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుతో సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అలాగే ప్రజలపై ఆర్థిక భారం తగ్గించేందుకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్, ప్రతి పేదకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరి, మహిళలకు వడ్డీ లేని రుణాలు, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా



పథకం, సన్న వడ్లకు రూ.500 బోనస్, మహాలక్ష్మి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను కొనసాగిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నట్లు గుర్తు చేశారు. ప్రజలు కోరుకున్న ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సహకారంతో వార్డును అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## నర్సాపూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా రెపరెపలాడటం ఖాయం



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ పట్టణం 7వ వార్డుల్లో డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి లు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నర్సాపూర్ పట్టణం లో 15 వార్డుల్లో పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు బీఫామ్ ఇవ్వడం జరిగిందని కాంగ్రెస్ రెబల్ అభ్యర్థులు రేపటిలోగా విత్ డ్రా చేసుకోవాలని పార్టీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తే కఠినంగా ఉంటదని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది.ప్రజా పాలనలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలలో వస్తున్న మార్పు, ఆలోచనను కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలుపు దిశగా తీసుకెళ్తాయని నేను ప్రగాఢంగా విశ్వసిస్తున్నానని కచ్చితంగా నర్సాపూర్ మున్సిపాలిటీ లో కాంగ్రెస్ జెండా రెపరెపర లాడడం ఖాయమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేశం, మాజీ ఎంపీపీ లలిత నర్సింగ్ నాయక్, ఎర్రకుంట తండా సర్పంచ్ సురేష్ నాయక్, లింగాపూర్ సర్పంచ్ శ్రీనివాస్ గుప్తా, మాజీ పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మత్, ఇలియాస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం



**ప్రజాపక్షం/సిద్ధిపేటఅర్బన్:** క్రీడలు శారీరక ఆరోగ్యానికి,మానసిక ఉల్లాసానికి ఎంతో మేలు చేస్తాయని,ప్రతి ఒక్కరూ క్రీడాకారులుగా ఎదుగాలని సిద్దిపేట అర్బన్ మండల ఎంపిడిఒ మార్టిన్‌లూథర్, తహసీల్దార్ హరికిరణ్,ఎంఒం రాజప్రభాకర్‌రెడ్డిలు అన్నారు. సోమవారం సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామంలోని జడ్‌పిహెచ్ఎస్,గ్రామ పంచాయతీ పరిధిలోని మైదానంలో సిఎం కప్ 2025 26 మండల స్థాయి క్రీడలను నిర్వహించారు. ఈ క్రీడలలో మండలానికి చెందిన 235మంది క్రీడాకారులు ఖోఖో,కబడ్డీ,వాలీబాల్ పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. వివిధ క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు మండల అధికారులు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ శోభ,సూపరెండెంట్,మండల సర్పంచ్‌లు,పంచాయతీకార్యదర్శులు,వ్యాయమ ఉపాధ్యాయులు,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## సనాతన ధర్మరక్షణ కోసం బిజెపిని గెలిపించండి



**ప్రజాపక్షం/రామాయంపేట:** సనాతన ధర్మరక్షణ కోసం బిజేపికి ఓటేయాలని రామాయంపేట మున్సిపాలిటి 7వ వార్డులో పోటీచేస్తున్న గోపిశెట్టి అనంతలక్ష్మీ ఓటర్లను అభ్యర్థించారు. సోమవారం ఎన్నికల ప్రచారంలో బాగంగా ఇంటింటా తిరుగుతు ప్రదాన మంత్రి మోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్నారు. 7వ వార్డులో ఉన్న సమస్యలను ఎంపీ నిదులతో పరిష్కరిస్తానన్నారు. సీసీ రోడ్లు, మురికికాల్వలు, వీదిలైట్లు, సిసి కెమెరాలు ఏర్పాటుతో పాటు మంచినీటి ఎద్దటి నివారణకు కృషి చేస్తామన్నారు. ప్రజల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని బిజేపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి బారీ మెజారిటితో గెలిపించాలి.

## ఎస్‌టిలు కాకున్నా, ఎస్‌టి రిజర్వేషన్లు నామినేషన్లు

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డు ఎస్టి జనరల్ కావడంతో గతంలో ఎస్సీ రిజర్వేషన్లు లబ్ధి పొందిన చింతల రాజు, తురాయి రూప, అనే వ్యక్తులు, ఎస్టి సర్టిఫికెట్ తీసుకొని నామినేషన్ దాఖలు చేశారని వారు ఎస్టీలు కాదని ఆరోపిస్తూ, ఎరుకల హక్కుల పోరాట సమితి సుల్తానాబాద్ మండల నాయకులు జిల్లా కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు చేశారు. వెంటనే వీరి నామినేషన్లు రద్దు పరచాలని ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు బిజిలి సదయ్య,జిల్లా ఉపాధ్యక్షులు మానుపాటి సంపత్, బిజిలి రాజయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ మానుపాటి జయశంకర్, బసంత్ నగర్ ప్రెసిడెంట్ సొర్ల ప్రసాద్, డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచాలి

ప్రజాపక్షం/చొప్పదండి: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంఅండ్‌హెచ్‌వో వెంకటరమణ, మాత శిశు ,పోషకాహారం ప్రోగ్రాం అధికారి సనా జవేరియా, డిపివో స్వామిలు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వార్డులను, ప్రసూతి వార్డులను, లాబరేటరీ, మందుల గది తదితర వాటిని పరిశీలించి రికార్డులను, రిజిస్టర్స్, రిపోర్టులను తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా గర్భిణీస్త్రీలతో మాట్లాడుతూ తల్లి బిడ్డల ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రులలోనే కాన్పు కావాలని, అదే విధంగా సాధారణ కాన్పుల ప్రాధాన్యత గూర్చి తెలియజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు అనూష, శ్రీకీర్తన, సిఎహెచ్‌వో వెంకటస్వామి, సూపర్‌వైజర్‌లు జి.శ్రీదేవి, జాకీర్ హుస్సేన్, స్టాఫ్‌నర్స్‌లు పాల్గొన్నారు.

## సిఎం సభను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/గంగాధర: గంగాధర మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా కార్యాలయంలో సోమవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురుమల్ల మనోహర్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికల్లో బాగంగా చొప్పదండి మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నందున గంగాధర మండలంలోని అన్ని గ్రామాల నుంచి భారీగా ప్రజలను తరలించి సభను విజయవంతం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ.2500 ఇంతవరకు ఒక్కరికీ ఇవ్వలేదు: అంజలి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు అభ్యర్థిగా తనను ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని చొప్పరి అంజలి అరుణ్ కుమార్ ఇంటింటా తిరిగి మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి అంజలి అరుణ్ కుమార్ మాట్లాడుతూ 15వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు త్రాగునీరు విద్య వైద్యం పారిశుద్ధ్యం వీధి దీపాలతో పాటు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని, అభివృద్ధి లక్ష్యంగా 15వ వార్డులో పోటీ చేస్తున్నామని, 15వ వార్డు అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే 15వ అన్ని వర్గాల ప్రజలకు రుణపడి ఉంటానని స్పష్టం చేశారు.

## ఎస్ ఐ ఆర్ ప్రక్రియను త్వరగా అధికారులు పూర్తిచెయ్యాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్




ప్రజాపక్షం/హనుమకొండ: ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ) సర్వే ప్రక్రియను త్వరగా పూర్తిచేసే విధంగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పూర్తిచేయడంలో అనుసరించాల్సిన వివిధ అంశాలను గురించి జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేస్తూ క్షేత్రస్థాయిలో ఎస్ ఐ ఆర్ సర్వే జరుగుతున్న తీరును అధికారులు, తహసీల్దార్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఒకటైన వరంగల్ పశ్చిమలో ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియ పూర్తి చేయడంపై అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో ఎస్ ఐ ఆర్ సర్వే ప్రక్రియ తక్కువగా ఉన్న 20 పోలింగ్ కేంద్రాల పరిధిలో బి ఎల్ వో లు త్వరగా మ్యాపింగ్ పూర్తి చేసేందుకు వెరిఫికేషన్ అధికారులను నియమించినట్లు తెలిపారు. ఎస్ ఐ ఆర్ సర్వే మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసేందుకు వెరిఫికేషన్ అధికారులుగా జిల్లా అధికారులను నియమించినట్లు తెలిపారు. సర్వే పురోగతి సాధించే విధంగా ఆర్డీఓ రాథోడ్ రమేష్, తహసీల్దార్ రవీందర్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. ఎస్ ఐ ఆర్ సర్వేలో భాగంగా పోలింగ్ కేంద్రాల వారిగా ఇంటింటా ఓటర్ల జాబితా పరిశీలన చేయాలని, మ్యాపింగ్ త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా నేరుగా బిఎల్‌ఓ లతో మాట్లాడడానికి, ఓటర్లు తమకు కలిగిన సందేహాలను నివృత్తి చేసుకోవడానికి ఎలక్షన్ కమిషన్ నూతనంగా బుక్ ఎ కాల్ విత్ బిఎల్వో అనే నా మాధ్యూలను ప్రవేశపెట్టింది. 1950 టోల్ ఫ్రీ నెంబర్ లేదా ecinet.eci.gov. in లేదా ఈసీఐనెట్ యాప్ ను సంప్రదించ వచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి, డిఆర్ఓ వై.వి. గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, డి ఆర్ డి ఓ మేన శ్రీను, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దారులు, పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల కోసం పరితపించిన కనకం యాదగిరి



ప్రజాపక్షం/హసన్ పర్తి : హసన్ పర్తి ప్రాంతంలో అంబేద్కర్ భావజాలాన్ని ఆయా గ్రామాలకు తీసుకువెళ్లి ప్రజల్ని చైతన్య పరిచిన వ్యక్తి కనకం యాదగిరి అని పలువురు వక్తలు కొనియాడారు. గత ఐదు రోజుల క్రితం హసన్ పర్తిలో మరణించిన వ్యక్తి కనకం యాదగిరి గారి చిత్రపటానికి పూలమాల వేసి సంతాప సభ సోమవారం రోజు వారి స్వగృహంలో జరిగింది మీ సంతాప సభకు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరెపల్లి పవన్ సభ అధ్యక్షత వహించారు ఈ సంతాప సభలో పాల్గొన్న వక్తలు ప్రసంగిస్తూ ఒకపక్క ఉపాధ్యాయ వృత్తి కొనసాగిస్తూనే మరోపక్క సామాన్య ప్రజానీకం కోసం వారి బాగోగుల కోసం పరితపించిన వ్యక్తి అని యాదగిరి సేవలను కొనియాడారు.హసన్ పర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షునిగా ఆయన చేసిన సేవలు పలువురు నాయకులు కొనియాడారు.ఈ సంతాప సభలో దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు రౌత్ రమేష్ కుమార్, కాంగ్రెస్ నాయకులు పెద్దమ్మ నరసింహారాములు,వీసం సురేందర్ రెడ్డి, గొర్రె కిరణ్ కుమార్, బిగుళ్ల సురేష్, టిఆర్ఎస్ నాయకులు కందుకూరు చంద్రమోహన్, ఎమ్మార్పీఎస్ నాయకులు మేకల రమేష్, పోతరాజు వీరస్వామి, మాల మహానాడు జిల్లా నాయకులు గరిగే అనిల్, అంబేద్కర్ సంఘం నాయకులు తాళ్ల రవిపాల్, సంతాప సభలో కుటుంబ సభ్యులు కనకం రంజిత్, కనకం కార్తీక్, కుమార్తెలు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో పందుల సమస్యపై సర్పంచ్‌కి వినతి



ప్రజాపక్షం/కమలాపూర్:కమలాపూర్ మండలం ఉప్పల్ మేజర్ గ్రామపంచాయతీలో గత కొంత కాలంగా పందుల సమస్య తీవ్రంగా ఉంది. గ్రామంలోని కాలనీలు, ప్రధాన రహదారులు, పాఠశాలల పరిసరాల్లో పందులు అధికంగా తిరుగుతూ ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తున్నాయి. పందుల కారణంగా రహదారులపై ప్రమాదాలు జరుగుతున్నాయి. పిల్లలు, వృద్ధులు, మహిళలు భయభ్రాంతులకు గురవుతున్నారు. అలాగే పరిశుభ్రత లోపించి వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉంది. అందువల్ల ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని, పందులను గ్రామం నుంచి తరలించేలా తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ మొండెద్దుల రమ నాగరాజు, వార్డు సభ్యులకు విన్నవించినట్లు గ్రామస్థులు తెలిపారు. అతి త్వరలోనే ఈ సమస్యను పరిష్కరిస్తామని గ్రామ సర్పంచ్ హామీ ఇచ్చినట్లు గ్రామస్థులు వివరించారు.

## గూడూరులో విషాదం... గుండెపోటుతో సివిక్స్ లెక్చరర్ మృతి



ప్రజాపక్షం/కమలాపూర్:కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన నన్నబోయిన శ్రీశైలం (47) ఎంజెపి జూనియర్ కళాశాలలో గుండెపోటుతో మృతి చెందాడు. సోమవారం ఉదయం క్లాస్‌రూమ్ లో హాజరు తీసుకుంటుండగా హఠాత్తుగా గుండెపోటు రావడంతో, కుప్పకూలిన శ్రీశైలంను తోటి లెక్చరర్ లు, స్థానిక కమలాపూర్ హస్పటల్ కు తరలించగా అక్కడి నుండి అంబులెన్స్ ద్వారా హన్మకొండ ప్రైవేట్ హస్పటల్ కి తీసుకువెళ్ళగా అక్కడ డాక్టర్లు పరీక్షించి చనిపోయాడని నిర్ధారణ చేశారు. శ్రీశైలం మృతి వార్త గ్రామంలో విషాదఛాయలు నెలకొన్నాయి. గ్రామస్తులు, కళాశాల ప్రిన్సిపల్ కవిత రెడ్డి, తోటి లెక్చరర్స్, సిబ్బంది విద్యార్థులు కన్నీరుమున్నీరయ్యారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీశైలం మృతి కళాశాలకు తీరని లోటు అని అన్నారు. శ్రీశైలం కళాశాల ప్రారంభం నుడి దాదాపు గత పది సంవత్సరాలుగా అదే కాలేజీలో సివిక్స్ లెక్చరర్‌గా పనిచేస్తున్నాడు. శ్రీశైలం కు భార్య, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలదు. శ్రీశైలం మంచి మనసున్నవాడని, పొలిటికల్ సైన్స్‌లో పిహెచ్‌డి డాక్టరేట్ పొందిన శ్రీశైలం మృతి కాలేజీకి, గ్రామానికి తీరని లోటని సంతాపం తెలియ జేస్తూ కుటుంబ సభ్యులకు, గ్రామస్తులు సానుభూతి వ్యక్తం చేసి శ్రీశైలం ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## మార్కెట్ యార్డులో... కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాపక్షం/గజ్వేల్:రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుండగా, వాటిలోనే రైతులు పండించిన పంటలు విక్రయించాలని డిసిఓ వరలక్ష్మి స్పష్టం చేశారు. సోమవారం గజ్వేల్ మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని, నిబంధనల మేరకు కొనుగోలు కేంద్రంలో విక్రయించి ఆర్థికంగా ప్రయోజనం పొందాలని సూచించారు. క్వింటాలుకు రూ 8000 చెల్లిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ రగోత్తం రెడ్డి, మార్కెట్ కమిటీ సెక్రటరీ జాన్ వెస్లీ, ప్యాక్స్ సీఈవో బాల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా వీరశైవలింగాయత్ సమాజం అధ్యక్షుడిగా శ్రీనివాస్



ప్రజాపక్షం/ సిద్దిపేట : సిద్దిపేట జిల్లా కేంద్రంలో వీరశైవలింగాయత్ సమాజం భవనంలో జరిగిన ఎన్నికల్లో జిల్లా అధ్యక్షునిగా మహాదేవుని శ్రీనివాస్. గౌరవ అధ్యక్షునిగా ఆకుల భద్రప్ప. వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆకుల ప్రశాంత్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. జిల్లాలోని అన్నిమండలాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యుల, ప్రతినిధుల సమక్షంలో ఎన్నికలు నిర్వహించారు. ఈసందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ పదవి అనేది బాధ్యత అన్నారు. జిల్లాలోని అన్ని వర్గాలను కలుపుకొని జిల్లా సమాజం అభివృద్ధి కోసం పాటుపడుతానన్నారు. వీరశైవలింగాయత్ సమాజం కోసం పాటుపడుతానన్నారు. సమాజం అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తామన్నారు. సిద్దిపేట పట్టణ గౌరవ అధ్యక్షులు శివప్ప, జిల్లా గౌరవ అధ్యక్షుడు భద్రప్ప సహకారం,పట్టణ కమిటీ సభ్యులు సహకారం జిల్లాలోని వీరశైవ సహకారంతో సమాజ అభివృద్ధికి పాటుపడుతనన్నారు. జిల్లాలోని రుద్రభూమి ఏర్పాటుకు. బసవభవనం ఏర్పాటుకు రాష్ట్రంలో పెద్దల సహకారం తీసుకొని ముందుకు వెళ్తానన్నారు. జిల్లా అధ్యక్షునిగా తన ఎన్నికకు సహకరించిన జిల్లాలోని వీరశైవులకు రుణపడి ఉంటానన్నారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నరుకుల శివప్ప. గౌరిశంకర్, పత్తి ఆంజనేయులు, ఉప్పెన శశిధర్,రాజశేఖర్, 'శ్రీనివాస్ జిల్లాలోని వివిధ సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ పీఠం కైవసానికి ప్రతి కార్యకర్త కృషి

ప్రజాపక్షం/సుల్తానాబాద్ : సుల్తానాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 15 వార్డులలో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ కైవసం చేసుకోవాలని మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి రాణి బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయ ఆవరణలో జరిగిన విలేకరుల సమావే సమావేశానికి ముఖ్య అతిథిగా రానీ రుద్రమదేవి హాజరుకాగా జిల్లా బిజెపి అధ్యక్షులు సంజీవరెడ్డి ఆధ్వర్యంలోని పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో రాణి రుద్రమదేవి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కేంద్రం నుండి వచ్చే నిధులను సద్వినియోగం చేసుకుంటూ, తామే అభివృద్ధి చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రాలలో జరిగే అభివృద్ధి నిధులన్నీ కేంద్రం ఇస్తున్నవేనని స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కౌన్సిలర్ అభ్యర్థి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులపై ప్రజలకు వివరించి చైతన్యం చేయాలని తద్వారా గెలుపు సునాయాసం అవుతుందన్నారు. సుల్తానాబాద్ మున్సిపల్ లో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులకు పోటాపోటీ నెలకొందని అధిష్టానం ఎవరికైతే బీఫామ్ ఇస్తుందో వారు పోటీలో నిలబడాలని, అవకాశం రానివారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. బిజెపి అధ్యక్షులు సంజీవరెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ ను పిలిపిస్తామని బహిరంగ సభ కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.